

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

అనంతపురం శ్రీ సత్యసాయి

బుధవారం, 10 సెప్టెంబర్ 2025

పేజీలు 15


## మంత్రులకు, ఎమ్మెల్యేలకు అల్పాహారం ఇచ్చిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

మంత్రులను, ఎమ్మెల్యేలను సన్మానించిన ఎమ్మెల్యే అల్లుడు రాహుల్ ఆదిత్య

అలిమినేని ఆధ్వర్యంలో సీఎం సభకు భారీ ఏర్పాట్లు

04



## ముద్దిరెడ్డిపల్లిలో మట్టి డాన్?

పెన్నా నది లో అక్రమంగా మట్టి త్రవ్వకాలు

ట్రాక్టర్ల లో మట్టి రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్న వైనం,

05






## ప్రతిష్ఠాత్మక సభకు పటిష్ట ఏర్పాట్లు..

సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమానికి తరలిరానున్న అతిరథ మహారధులు

ఏర్పాట్లను పూర్తి చేయడంలో తలమునకలైన కూటమి శ్రేణులు...

మంత్రుల వరస సమీక్షలతో బిజీ బిజీ...

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు..
ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగంపై ఉత్కంఠ...

పోలీస్ వలయంగా మారిన అనంత...

రాష్ట్ర డిజిపి క్షేత్రస్థాయి పర్యవేక్షణతో అప్రమత్తమైన పోలీస్ బలగాలు...

ట్రాఫిక్ మళ్లింపు... డ్రోన్ కెమెరాలతో నిఘా...

మిగతా 4లో









## 800 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాకు రాక



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : ఐపీఎల్ కంపెనీకి చెందిన 800 మెట్రిక్ టన్నుల యూరియా మంగళవారం జిల్లాకు చేరుకున్నట్లు వ్యవసాయ శాఖ ఏడిఏ అల్తాఫ్ ఆలీ ఖాన్ తెలిపారు. నగర శివారులోని రైల్వే వ్యాగన్లకు చేరిన యూరియాను ఏడిఏ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాకు చేరిన 800 మెట్రిక్ టన్నుల యూరియాను జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు మార్క్‌ఫెడ్‌కు 560 మెట్రిక్ టన్నులు, 240 మెట్రిక్ టన్నులు ప్రైవేటు డీలర్లకు పంపిణీ చేయనున్నట్లు ఏడిఏ అల్తాఫ్ ఆలీ ఖాన్ తెలియజేశారు.

## అందరికీ అందుబాటులో ఎరువులు

### తహసిల్దార్ అనిల్ కుమార్



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : ఖరీఫ్ సీజన్లో పంట వేసిన ప్రతి రైతుకు ఎరువులను రాష్ట్ర ప్రభుత్వము అందుబాటులో ఉంచుతుందని కావున రైతులు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహసిల్దార్ అనిల్ కుమార్ తెలిపారు. మంగళవారం నరసాపురంలోని రైతు సేవ కేంద్రంలో జరిగిన యూరియా పంపిణీ కార్యక్రమాన్ని తహసిల్దార్ అనిల్ కుమార్ మరియు శ్రీరంగాపురం రైతు సేవా కేంద్రం నందు యూరియా పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ పర్యవేక్షించారు. ప్రస్తుతం అవసరం ఉన్న పంటలకు మాత్రమే యూరియాని వినియోగించాలని, అందుబాటులో ఉండదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పంట కాలానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వము రైతులకు కావాల్సిన ఎరువులను అందుబాటులో ఉంచుతుందని మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్ తెలిపారు.

## రైతు భరోసా కేంద్రం... అసాంఘిక కార్యకలాపాలకు నిలయం



ఉరవకొండ, మేజర్ న్యూస్: మండలంలోని రాయంపల్లి గ్రామంలో రైతు భరోసా కేంద్రం అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారింది. రైతు భరోసా కేంద్రాన్ని కొందరు సొంత అవసరాలకు వాడేస్తూ, అందులో అసాంఘిక కార్యకలాపాలు కొనసాగిస్తున్నా పట్టించుకునే నాధులు కరువయ్యారు. గ్రామ స్థాయిలో రైతులకు అన్ని రకాల మెరుగైన వ్యవసాయ సేవలు అందించాలన్న ఆశయంతో గత వైకాపా ప్రభుత్వం సచివాలయం మంజూరైన ప్రతిచోట రైతు భరోసా కేంద్రాన్ని మంజూరు చేసింది. ఒక్కో కేంద్రానికి రూ. 23.94ల నిధులు మంజూరు చేయడంతో వాటి నిర్మాణాలు కూడా ప్రారంభమయ్యాయి. అయితే కొన్ని నిర్మాణాలు ప్రారంభంలో నిలిచిపోగా మరి కొన్ని నిర్మాణాలు 90 శాతం పనులు పూర్తి చేసుకున్నా అవి ప్రారంభానికి మాత్రం నోచుకోలేదు. కేంద్రాల్లో తలుపులు, విద్యుత్ సౌకర్యం, ఫ్లోరింగ్ తదితర చిన్నపాటి పనులు చేస్తే అవి రైతులకు అందుబాటులోకి వచ్చే పరిస్థితి. అప్పటి జగన్ సర్కార్ బిల్లుల మంజూరు గాలికి వదిలేయడంతో సంబంధిత గుత్తేదారులు రైతు భరోసా కేంద్రాల నిర్మాణాలను పట్టించుకున్న పాపాన పోలేదు. అర్థాంతరంగా ఆగిపో యి వినియోగానికి నోచుకోని రైతు భరోసా కేంద్రాలు చాలా గ్రామాల్లో ఇతర అవసరాలకు, అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా దర్శనమిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చుపెట్టి గతంలో నిలిచిపోయిన ప్రభుత్వ భవనాలపై దృష్టి సారించి వాటిని వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు.

## మండల రైతులకు అందుబాటులో యూరియా..

### మండల వ్యవసాయ అధికారి శుభకర్..



కూడేరు మేజర్ న్యూస్ : స్థానిక మండల కేంద్రంలోని కూడేరు పలు ఫర్టిలైజర్ షాపుల యందు,మన గ్రోమోర్ సెంటర్ నందు 140 బస్తాల యూరియా, అలాగే ఎస్ ఎల్ వి ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ నందు 200 బస్తాల యూరియా స్టాక్ రైతులకు అందుబాటులోకి వచ్చిందని మండల వ్యవసాయ అధికారి శుభకర్ విలేకరులకు తెలియజేశారు. రైతులకు ఒక్కొక్క రైతుకు రెండు బస్తాల చొప్పున పంపిణీచేయడంజరుగుతుందని అన్నారు. రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సజావుగా ఎరువులు పంపిణీ చేపడుతున్నామని తెలిపారు.

# పాడిరైతుల అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యం

### -సంగం డెయిరీ ఛైర్మన్, ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : పాడిరైతుల అభివృద్ధి, సంక్షేమమే మా లక్ష్యమని సంగం డైయిరీ చైర్మన్, పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. మంగళవారం అనంతపురము రూరల్ మండలం మన్నిలా గ్రామంలోని సంఘం డైయిరీలో పాడిరైతులు, పాల సేకరణ ప్రతినిధుల అవఘాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ధూళిపాళ నరేంద్రకుమార్ హాజరై మాట్లాడుతూ సంగం డెయిరీ ఎల్లవేళలా పాడిరైతుల అభివృద్ధికే పనిచేస్తుందన్నారు. పాడి రైతులకు డైయిరీ ద్వారా సబ్సిడీపై పశు గ్రాస విత్తనాలు నాణ్యమైన పశుదానా, మినరల్ మిక్చర్ అందిస్తున్నామన్నారు. పాడిపశువులకు సబ్సిడీపై పశుబీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. రైతులు పాడిపెంపకం కోసం కొత్తగా పాడి పశువుల కొనుగోలు చేయాలని భావిస్తే వారు బ్యాంకులకు అసలు చెల్లిస్తే వడ్డీ, పశుభీమా లో ఎక్కువ సబ్సిడీ సంగం డెయిరీ భరిస్తుందని తెలిపారు. సంగం డెయిరీ ఆర్ఎం డా వై పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సంగం డెయిరీ అందిస్తున్న పలు కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పశు సంవర్ధకశాఖ ఏడి డా సురేష్ పాల్గొని పశుసంవర్ధక శాఖ అందిస్తున్న పలు కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అధికారిణి డా. ఉషా, మన్నీల సర్పంచి త్రిలోక్, సంగం డెయిరి జోనల్ మేనేజర్ రావి బాలాజీ, కోనేని ఆనంద్ కుమార్, అమ్మినేని రవి , వెంకట రమణ నాయుడు, మేనేజర్స్ డా ప్రణయ్, నాగరాజు, డా బాలసుబ్రమణ్యం, నాగరాజ, డా శ్రీనివాస్, శేఖర్,సిబ్బంది, పాడిరైతులు పాలసేకరణ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నిక




కంబదూర్, మేజర్ న్యూస్ : కంబదూరు మండల ఏపీటీఎఫ్ నూతన కార్యవర్గం ఎన్నికను కంబదూరు మండలంలోని నూతిమడుగు గ్రామంలో మంగళవారం జరిపారు. ఏపీటీఎఫ్ మండలాధ్యక్షులుగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా అక్కులప్పను ఎన్నుకున్నారు. ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్, రాష్ట్ర కార్యదర్శి పాతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మయ్య, రాష్ట్ర మాజీ కార్యదర్శి నరసింహులు, ఎన్నికల పరిశీలకులుగా కృష్ణ, గురుమూర్తి, భువనేంద్ర, నాగ లింగారెడ్డి, వీరాంజనేయులు, ఎర్రి స్వామి, తదితర ఉపాధ్యాయులు కలసి నూతన కార్యవర్గ సభ్యులను ఈ సందర్భంగా అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు



ఆత్మకూరు, మేజర్ న్యూస్ : మంగళవారం శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు గావించారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక అభిషేకం, పాలభిషేకం, పంచామృత అభిషేకం, అలంకరణ, ఆకు పూజ, మహా నైవేద్యం, మహా మంగళహారతి, పల్లకి సేవ మరియు రాహుకాల పూజలో భాగంగా కుజ దోష కాలసర్ప దోష నివారణ, అర్చన, హారతి కార్యక్రమాలను ఆలయ అర్చకులు వేద మంత్రాలతో పూజలు నిర్వహించారు. అలంకరించిన స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. స్వామివారి ఆశీస్సులు పొందేందుకు భక్తులు పూజల్లో పాల్గొన్నారు. విశేషమైన పూజల అనంతరం తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది.

## గత వైసీపీ పాలనలో ఒక్కసారైనా యూరియా కోసం రైతులు క్యూ లైన్ లో నిలబడినారా?

### రాష్ట్రంలో ప్రతి గ్రామంలోనూ బెల్ట్ షాపులు ద్వారా కూటమి నాయకులకు అక్రమ సంపద పైనే కన్ను - తలారి రంగయ్య



కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్ : రైతన్న పోరుబాట భారీ ర్యాలీని కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహించారు. అనంతరం రైతులు, నాయకులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించి, ఆర్డీవోకు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ తలారి రంగయ్య మాట్లాడుతూ ఆర్డిటి మూతపడే స్థాయిలో ఉన్నప్పటికీ రాష్ట్రంలోనూ కేంద్రంలోనే కూటమి ప్రభుత్వం ఉన్నప్పటికీ పేదల పక్షపాతిక ఎన్నో వేల జీవితంలో వెలుగుల నింపిన రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ ( ఆర్డిటి ) రెన్యువల్ కోసం ఎదురుచూడాల్సిన దుస్థితి జిల్లాలో ఏర్పడిందని ఆయన మండిపడ్డారు. అనంతరం భైరవాణి తిప్ప ప్రాజెక్టుకు సంబంధించి దాదాపు 114 చెరువులకు సాగు నీరందిస్తామని ఎన్నికల మేనిఫెస్టో చెప్పిన మాట ఏమైందని ప్రశ్నించారు. రాయలసీమ జిల్లాల్లోనే అనంతపురం జిల్లాలో పేదల పక్షపాతిగా, నిరుపేదలకు కొండంత వరంగా ఉన్న ఆర్డిటి సమస్త రెన్యువల్ ను కేంద్ర ప్రభుత్వం చేయకపోవడంతో మూతపడే ఆస్కారం దగ్గరలోనే ఉందని రంగయ్య వ్యాఖ్యానించారు. బెల్ట్ షాపులు అత్యధికం ఉండడంతో కూటమి నాయకులకు అక్రమ సంపాదనపై ఉన్న ధ్యాస, రైతులపై, అభివృద్ధి పై లేదన్నారు. యూరియా కోసం కూడా తెదేపా కూటమి నాయకులు పచ్చ చొక్కలు వేసుకుని క్యూ లైన్ లో యూరియా కోసం వేచి చూడాల్సిన దుస్థితి నెలకొనిందని మాజీ ఎంపీ తలారి రంగయ్య ఆగ్రహించారు. ఈ సందర్భంగా రేపు సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రులు, రాష్ట్రంలో ఉండే ఎమ్మెల్యేలు సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ నిర్వహిస్తున్నందుకు ఈ విషయాన్ని చర్చకు తీసుకురావాలని కూటమి ఎమ్మెల్యేలకు రంగయ్య విన్నవించారు. జీడిపల్లి ఆర్ ఆర్ బి ప్యాకేజీ ఎప్పుడిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. సూపర్ హిట్ సూపర్ సిక్స్ అనే భారీ బహిరంగ సభలు ఆర్భాటాలకా, అభివృద్ధి చేయలేక ప్రజలను మభ్యపెట్టే సూపర్ ఫ్లాప్ ప్రోగ్రామ్ అని ఆయన మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త మెట్టు గోవింద్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, కన్వీనర్లు గోళ్ళ సూరి, చంద్రశేఖర్ రెడ్డి, కృష్ణమూర్తి, దొడగట్ట మురళి, తిప్పే స్వామి, మోహన్ రెడ్డి, బిక్కీ హరి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనసేనలోకి వెల్లువలా చేరికలు..

### జనసేన అధ్యక్షులు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలకు ఆకర్షితులై వైకాపా నుంచి భారీగా చేరిక..

### పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్



అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి : జనసేన పార్టీలోకి చేరికలు వెల్లువెత్తాయి. సూపర్ సిక్స్.. సూపర్ హిట్.. విజయోత్సవ సభకు ముందు సింగనమల నియోజకవర్గానికి చెందిన దాదాపు 265 మంది వైకాపా పార్టీ నుంచి జనసేనలోకి చేరడం విశేషం. జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి సిద్ధాంతాలు, సుపరిపాలనకు ఆకర్షితులై పార్టీలోకి చేరారు. జనసేన జిల్లా అధ్యక్షులు టిసి వరుణ్ ఆధ్వర్యంలో సింగనమల నియోజకవర్గం ఇన్చార్జ్ సాకే మురళి కృష్ణ, నగర అధ్యక్షులు పొదిలి బాబురావు సారధ్యంలో పార్టీలోకి చేరిన వారికి స్థానిక శ్రీ 7ఫంక్షన్ హాలులో ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, జనసేన జిల్లా అధ్యక్షులు అహుడ చైర్మన్ టిసి వరుణ్, ఎమ్మెల్యేలు ఆరని శ్రీనివాసులు, ఆరువ శ్రీధర్ ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి , ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ కేకే లు పార్టీలోకి చేరిన వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ... జనసేన పార్టీలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందన్నారు. క్షేత్రస్థాయిలో అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను, కూటమి ప్రభుత్వ సుపరిపాలన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పార్టీ క్రమశిక్షణకు లోబడి పనిచేసే ప్రతి కార్యకర్తకు పార్టీ గుర్తింపు లభిస్తుందన్నారు. కాగా.. సింగనమల నియోజకవర్గం జంతులూరు వైకాపా నాయకులు మాజీ సర్పంచ్ గురజాల శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో 200 మంది, వైకాపా నాయకులు కొర్రపాడు దేవర ఇంటి నాగేంద్ర ఆధ్వర్యంలో 15 మంది, వెంకటాపురం ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బండారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో 50 మంది మొత్తం 265 మంది జనసేన పార్టీలోకి చేరినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి.




## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభను

# జయప్రదం చేయండి

**నియోజవర్గ పరిశీలకుడు , మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు**

**డి.హీరేహాళ్ మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం బుధవారం అనంతనగరంలో నిర్వహించే సూపర్ సిక్స్ – సూపర్ హిట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజవర్గ పరిశీలకుడు మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు తెదేపా నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు... మంగళవారం మండల పరిధిలోని మురడి ఆంజనేయ స్వామి ఆలయంలో మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు శ్రీనివాసులు రెడ్డి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం కళ్యాణ మండపంలో తెదేపా నాయకులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.. ఈ సందర్భంగా మాజీ మంత్రి దేవినేని, ప్రభుత్వ విప్ కాలవ , రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అందించిన సంక్షేమ పథకాలు, తల్లికి వందనం, శ్రీ శక్తి పేరుతో నిర్వహించే ఫ్రీ బస్సు సర్వీస్, తదితర సంక్షేమ పథకాలను అమలు చేసిన ప్రభుత్వం సూపర్ సిక్స్– సూపర్ హిట్ సభకు సీఎం నారా చంద్రబాబు నాయుడు హాజరుకానున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున రాష్ట్రంలో ఉండే ఎమ్మెల్యేలు, మంత్రులు, సభకు హాజరవుతున్న క్రమంలో సభను జయప్రదం చేయాలని పెద్దలు సూచించారు... ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు, మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, పార్టీ కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి, మురడి, సోమలాపురం ఎంపీటీసీ సభ్యులు తలారి గంగాధర్, మొండి మల్లికార్జున, నాయకులు మాజీ ఆలయ ధర్మకర్త వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు కల్యం తిప్పే స్వామి, దొడగట్ట రామాంజనేయులు, చన్న వీర, సోమలాపురం శంకర్, నాగయ్య, పరమేష్, బంకు పరమేష్, నాగలాపురం మల్లిగౌడ, మల్పనగుడి ఉమేష్, రాజేష్, సిద్దాపురం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బాలికలకు స్వీయ రక్షణ ఎంతో అవసరం

**విద్యార్థినుల అవగాహన సదస్సులో అంగన్ వాడీ కార్యకర్తలు**



**రాయదుర్గం, మేజర్ న్యూస్:** పెరుగుతున్న నేరాల దృష్ట్యా తమ భద్రత కోసం బాలికలకు స్వీయ రక్షణ ఎంతో అవసరమని, కావున బాలికలు స్వీయరక్షణపై అవగాహన కలిగి ఉండాలని అంగన్ వాడీ కార్యకర్తలు రాధ. సరస్వతి, హేమలత అన్నారు. సంకల్ప్, మహిళా సాధికారత హబ్ మిషన్ శక్తి లో భాగంగా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వారు మండలంలోని టి.వీరాపురం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థుల స్వీయ రక్షణ కోసం అవగాహన కల్పించారు. స్వీయరక్షణ అనేది ఒక జీవిత నైపుణ్యమని, బాలికలు మానసికంగా, మేధోపరంగా మరియు శారీరకంగా ఆపద సమయాల్లో తమను తాము ఎలా రక్షించుకోవాలి, స్వీయ ఆత్మ రక్షణ ఎలా పొందాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. తమ వద్ద ఉన్న కీ చైన్, దుపట్టా, పెన్, పెన్సిల్, నోట్ బుక్ మొదలైన రోజువారి వస్తువులను ఆయుధాలుగా, మెరుగైన ఆత్మరక్షణ ఆయుధాలుగా ఎలా ఉపయోగించుకోవాలనే విషయాలపై వివరించారు. అలాగే గృహహింస, వేధింపులు, పోక్సో, హెల్ప్ లైన్ నెంబర్స్ ను ఉపయోగించుకునే పద్ధతితో పాటు ఆరోగ్యం, పౌష్టికాహారం పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జీఎంఎస్కే శాంతి, ఏఎన్ఎం జ్యోతి, సీహెచ్ ఓ మహాలక్ష్మి, అంగన్ వాడీ హెల్పర్స్ ఈశ్వరమ్మ, రత్నమ్మ, కొల్లక్క ఆశా వర్కర్లు ఆస్మారాణి, శైలజ, విద్యార్థులతో పాటు కిశోర బాలికలు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

**జగనన్నను కలసిన ప్రవాస నేతలు**



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని తాడేపల్లి పార్టీ క్యాంపు కార్యాలయంలో వివిధ దేశాల నుంచి వచ్చిన ప్రవాసాంధ్ర నేతలు మంగళవారం కలిసారు. ఈ అవకాశాన్ని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎన్నారై కో–ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి సమన్వయం చేసి, ప్రవాస నేతలను ప్రత్యేకంగా పరిచయం చేశారు.ప్రవాస నేతలు పార్టీ బలోపేతానికి తమ కృషిని మరింత పెంచుతామని, జగనన్నను తిరిగి ముఖ్యమంత్రిగా ఎంపిక చేయడమే వారి ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రపంచవ్యాప్తంగా వైఎస్సార్సీపీ కార్యకలాపాల వేగాన్ని పెంచేందుకు వారు హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో యుఎస్ఎ నుంచి సునీల్, ప్రణీత రెడ్డి, రామ్‌ప్రసాద్ రెడ్డి లంక, యూకే నుంచి గోపాల్ రెడ్డి, రాఘురామి రెడ్డి, వెంకట్ గాండ్లా, కెనడా నుంచి అరతి రెడ్డి బవుసాని, వాసుదేవ రెడ్డి యల్లా, ఐర్లాండ్ నుంచి చిడిపుడి వంశీధర్ రెడ్డి, ఆస్ట్రేలియా నుంచి మహేష్ రెడ్డి పాల్గొన్నారు.జగనన్నను కలిసే అవకాశం ఇచ్చినందుకు, సమన్వయం చేసినందుకు ప్రవాస నేతలు ఆలూరు సాంబశివారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయాలి

**సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్**



**గుత్తి, మేజర్ న్యూస్ :** సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా నేడు అనంతపురంకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేద్దామని రాష్ట్రబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ భూచి రాంప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు, కార్యాకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ పాలనలో అరాచకాలు దౌర్జన్యం తప్ప అభివృద్ధి లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం పరిపాలన తక్కువ సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ గా అమలు చేశారన్నారు. నేడు జరగబోయే సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు ముఖ్యమంత్రితో పాటు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు నారాలోకేశ్ తో పాటు మంత్రులు ఎమ్మెల్యే హాజరుకానున్నారు. సభకు మహిళలకు కార్యకర్తలు, నాయకులకు బస్సు సౌకర్యం భోజనం వసతి కల్పిస్తున్నారన్నారు. సమావేశంలో మంగినసిన అనంతరం ప్రతి ఒక్కరిని జాగ్రత్తగా తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరం తీసుకోవాలన్నారు. అంతేకాకుండా ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. ఈ సమావేశంకు విచ్చేస్తున్న వారికి భోజనాల సౌకర్యం కల్పించడంలో గుంతకల్లు నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పూర్తి సహకారం అందిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ సూర్యప్రతాప్, పట్టణ అధ్యక్షుడు యంకే చౌదరి, అసుపత్రి అభివృద్ధి కమిటీ మెంబర్ చికెన్ శీనా రమేష్, సర్పంచ్ లింగమయ్యతో పాటు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురం మహిళకు కడుపు చేసి మోసం చేసి పరారైన, వికారాబాద్ డిప్యూటీ తహసిల్దార్.. కిషోర్

**బాధిత, మహిళ ఫిర్యాదుతో, అరెస్టు చేసి రిమాండ్ తరలించిన అనంతపురం మహిళ,డిఎస్పి మహబూబ్ బాషా.**

**అనంతపురం క్రైమ్ మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలోని మూడవ రోడ్డులో నివాసం ఉంటున్న మహిళను మోసం చేసి కడుపు చేసిన కేసులో బాధిత ,మహిళ ఫిర్యాదు మేరకు మహిళా డిఎస్పి మహబూబ్బాషా లోతుగా దర్యాప్తు చేపట్టారు. వికారాబాద్ జిల్లా కోదూరు, ఎమ్మార్వో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా పనిచేస్తున్న అధికారి చిలుకోటి కిషోర్,అనంతపురం నగరంలోని ఆరవ రోడ్డుకు చెందిన మహిళను హైదరాబాదులో ప్రియమైన జరిపాడు ఆమెకి కడుపు చేశారు తర్వాత ప్రశ్నిస్తే కడుపు తీయించుకోవాలని ఉచిత సలహా ఇచ్చాడు ఆవేదన వ్య క్తం ఆ మహిళ, మహిళా డిఎస్పి కి ఫిర్యాదు చేసింది మహిళా డిఎస్పి లోతుగా దర్యాప్తు చేపట్టారు. వికారాబాద్ కు, బృందాలను పంపి లోతుగా దర్యాప్తు చేపట్టారు. బాధిత, ఫిర్యాదు మేరకు మహిళను మోసం చేసిన, కేసులో డిప్యూటీ తాసిల్దార్ ను రిమాండ్ తరలించినట్లు తెలియజేశారు. బాధిత, మహిళ, తన కుటుంబ,సమస్యల కారణంగా హైదరాబాదులో ఉండడంతో.. హైదరాబాదులో పరిచయమైన డిప్యూటీ తాసిల్దార్ కిషోర్ బాధిత, మహిళను మభ్యపెట్టి, మోసం,చేశాడు,, ఆమెకు గర్భం వచ్చేలా చేశాడు. ఆమెతో పాటు కలిసి అనంతపురం నగరానికి వచ్చి ఆమెను పెళ్లి చేసుకుంటానని మోసం చేసి మూడు నెలలు ఇక్కడే ఆమెతో సంసారం చేశాడు. ఇప్పుడు చెప్పా పెట్టకుండా ఉడాయించాడు, ఎన్నిసార్లు ఫోన్ చేసినా రిప్లై ఇవ్వకపోగా ఆవేదన వ్యక్తం చేసిన మహిళ. అనంతపురం పోలీసులకు ఫిర్యాదు చేసింది. మహిళా డిఎస్పి మహబూబ్ బాషా పూర్తిస్థాయిలో విచారణ చేసి డిప్యూటీ తాసిల్దార్ను రిమాండ్కు తరలించారు.



## 19న ఎస్వీ కళాశాలలో రాష్ట్రస్థాయి కామర్స్, మేనేజ్మెంట్ ఫెస్ట్

**- కరపత్రాలు ఆవిష్కరించిన కళాశాల వైస్ చైర్మన్ సి. చక్రధర్ రెడ్డి**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని యస్వీ డిగ్రీ,పిజి కళాశాలలో 19న కామర్స్ అండ్ మానేజ్మెంట్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి కామర్స్ అండ్ మానేజ్మెంట్ ఫెస్ట్ వాణిజ్యోత్సవ 2కె25 కార్యక్రమ కరపత్రాలను కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర రెడ్డి మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఫెస్ట్ కార్యక్రమంలో రాష్ట్రంలో డిగ్రీ ద్వితీయ ,తృతీయ సంవత్సరం బి.కామ్,బిబిఏ చదువుతున్న ప్రతి యొక్క విద్యార్థి పాల్గొనడానికి అర్హులని తెలియజేసారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్.ఎ.వి.ప్రసాద్ మాట్లాడుతూ ఈ ఫెస్ట్ లో పిపిటి ,పోస్టర్ ప్రెజెంటేషన్ , బిజినెస్ క్విజ్ ఈవెంట్స్ ను నిర్వహిస్తున్నట్లు ఈ ఈవెంట్స్ విద్యార్థుల నైపుణ్యాలను ఎంతో పెంపొందిస్తాయన్నారు. ప్రతి యొక్క విద్యార్థి ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో శ్రీనాథ్, కామర్స్ అండ్ మానేజ్మెంట్ విభాగం విభాగాధిపతి టి.నాగలక్ష్మి,అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సమావేశాన్ని విజయవంతం చెయ్యండి



**కణేకల్, మేజర్ న్యూస్ :** నేడు బుధవారం జిల్లా కేంద్రంలో జరిగే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమంను విజయవంతం చెయ్యాలని టీడీపీ కన్వీనర్ లాలెప్ప, చెరువు సంఘము అధ్యక్షులు బిటి రమేష్, ఆదర్శ భారతి సొసైటీ అధ్యక్షులు చంద్రశేఖర్ గుప్తా, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ చాంద్ బాషా, మాబుసాబ్, టీడీపీ యువత పట్టణ అధ్యక్షులు షేక్ ముజ్జు, టీడీపీ పట్టణ అధ్యక్షులు అనిల్ లు కోరారు. మంగళవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ప్రతి గ్రామం నుండీ కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చెయ్యాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం చంద్రబాబు నాయుడు పెన్షన్లు పెంపు అయితేనేమి మహిళలకు ఉచిత బస్సు అయితేనేమి ఫ్రీ సిలిండర్లు అయితేనేమి ఫ్రీగా ఇచ్చి మాట నిలబెట్టుకున్నారు అన్నారు. ఇలాంటి కూటమి ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఫక్రుద్దీన్, మూలింటి శ్రీకాంత్ అల్తాఫ్, శేఖర్, నితీష్, మంజు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పబ్లిసిటీ వింగ్ వైకాపా అధ్యక్షుడిగా జెల్లిపల్లి పాలడుగు అనిల్ కుమార్ ఎంపిక



**కంబదూరు, మేజర్ న్యూస్ :** కంబదూరు మండల పబ్లిసిటీ వింగ్ వైకాపా అధ్యక్షుడిగా జెల్లిపల్లి పాలడుగు అనీల్ కుమార్ ను మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ఎంపిక చేసినట్లు ప్రకటన ఉత్తర్వులు వెలువడ్డాయి. కంబదూరు మండల వైకాపా పబ్లిసిటీ విభాగ అధ్యక్షుడిగా నియమించబడిన పాలడుగు అనీల్ కుమార్ ఈ సందర్భంగా మాట్లాడుతూ నా ఎంపికకు సహకరించిన మండల నాయకులకు, కళ్యాణదుర్గం నియోజక వర్గ వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త డాక్టర్ పీడీ తలారి రంగయ్యకు, వైఎస్ఆర్సీపీ డైమండ్ లీడర్ ఉమామహేశ్వర్ నాయుడు కు, జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట రామిరెడ్డి కు, మాజీ ముఖ్యమంత్రి జగన్ అన్నకు ఎంతో రుణపడి ఉంటా, కృతజ్ఞుడిగా పార్టీ కి తన వంతు అహర్నిశలు పాటు పడతానని అన్నారు. జగనన్నను రెండో సారి ఏపీ రాష్ట్ర ముఖ్యమంత్రిగా, కళ్యాణదుర్గంలో వైఎస్ఆర్సీపీ జెండా ఎగుర వేసే దిశగా పార్టీ చేపట్టే ప్రజా పోరాటాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, జగనన్న సైనికుడిలా పని చేస్తానని ఆయన తన అభిప్రాయాన్ని మనస్పూర్తిగా పంచుకున్నారు.



## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభకు వైసీపీ వారు కూడా వస్తారు

**మనం ఇస్తున్న పథకాలపై వారిలో కూడా హర్షం వ్యక్తమవుతోంది**

**ఆ రోజు హామీలిచ్చి ఓటు అడిగాం... ఈ రోజు ధైర్యంగా సభకు ఆహ్వానిస్తున్నాం**

**ఆత్మకూరు మండల టీడీపీ సమావేశంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**ప్రకాష్ రెడ్డి సొంత మండలం నుంచే అధికంగా జనం వస్తారన్న పరిశీలకులు**

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** అనంతపురంలో జరగబోయే సూపర్ సిక్స్ – సూపర్ హిట్ సభకు టీడీపీ సానుభూతిపరులే కాకుండా సామాన్య ప్రజలు, వైసీపీ వారు కూడా హాజరై విజయవంతం చేస్తారని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ఈ నెల 10న అనంతపురంలో జరగబోయే విజయోత్సవ సభకు సంబంధించి ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నియోజకవర్గం కో–ఆర్డినేషన్ కమిటీ సభ్యులు, ఏపీ సీడ్స్ కార్పొరేషన్ ఛైర్మన్ మన్నే సుబ్బారెడ్డి, ఆదోని కృష్ణమ్మ, మండల నాయకులు, అధికారులు పాల్గొన్నారు. మండలం నుంచి ఎంత మంది వస్తారు. వారి రవాణా సౌకర్యం, భోజనం వంటి వాటి మీద చర్చించారు. ఈ సందర్భంగా పరిశీలకులు సుబ్బారెడ్డి, కృష్ణమ్మ కొన్ని సూచనలు చేశారు. ముఖ్యంగా మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సొంత మండలంలోనే గడిచిన ఎన్నికల్లో భారీ మెజార్టీ వచ్చిందని, ఇప్పుడు అదే ఉత్సాహంతో సభను విజయవంతం చేయాలన్నారు. నియోజకవర్గంలో ఈ మండలం నుంచి కూడా ఎక్కువ మంది హాజరు కావాలని పిలుపునిచ్చారు. ఇక్కడ నాయకులు, కార్యకర్తలు చాలా బలంగా పని చేస్తున్నారని, బుధవారం నాటి సభకు జనాల్ని తీసుకొచ్చే బాధ్యత కూడా వారే తీసుకోవాలన్నారు. మరోవైపు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికల ముందు మనం హామీలు ఇస్తుంటే, ఇవెక్కడ అమలు చేస్తారని వైసీపీ నాయకులు ఎద్దేవా చేశారని గుర్తు చేశారు. కానీ ఇప్పుడు మన పార్టీ వారికంటే వారికే ఎక్కువగా పథకాలు వస్తున్నాయన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో పింఛన్లు, రేషన్ కార్డులు తొలగించి పథకాలు రాకుండా చేశారన్నారు. కానీ మనం అలాంటి పనులు చేయలేదన్నారు. అందుకే ఈ రోజు వైసీపీ సానుభూతిపరులు కూడా మన పాలన పై హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. పథకాల అమలులో పార్టీలు చూడలేదు కాబట్టి, వారు కూడా సూపర్ సిక్స్ – సూపర్ హిట్ అంటున్నారన్నారు. అందుకే బుధవారం నాటి సభకు వారు కూడా తరలివస్తారన్నారు. ఎన్నికల్లో మహిళలు నా కోసం ఇంటింటికీ వెళ్లి బొట్టు పెట్టి ఓట్లు అడిగారని, ఇప్పుడు హామీలు అమలు తర్వాత గర్వంగా మరోసారి ఇళ్ల వద్దకు వెళ్లి ఆహ్వానిస్తుంటే మహిళల నుంచి మంత్రి స్పందన వస్తోందన్నారు. ఆత్మకూరు మండలంలో మనం చేసిన అభివృద్ధి, అందిస్తున్న సంక్షేమ పథకాలు కళ్ల ముందే కనిపిస్తున్నాయన్నారు. పార్టీ నాయకులు అధికారుల మీద భారం వేయకుండా ప్రతి గ్రామం నుంచి తరలివచ్చే ప్రజల బాధ్యతలు మీరే తీసుకోవాలని నాయకులకు సూచించారు. రాప్తాడు నియోజకవర్గం సత్తా చూపించే విధంగా ఈ సభకు రావాలని ఎమ్మెల్యే సునీత పిలుపునిచ్చారు.

## సూపర్ సిక్స్ - సూపర్ హిట్ విజయవంతం కోసం కసరత్తు



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** సూపర్ సిక్స్ – సూపర్ హిట్ విజయవంతం కోసం పట్టణంలోని జేసీ నివాసంలో మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, పత్తిపాటి పుల్లారావు, మాణిక్యరావు, టిడిపి ఎమ్మెల్యేలు అరమిల్లి రాధాకృష్ణ, ఏలూరు సాంబశివరావు, తాడిపత్రి పరిశీలకులు ఏరాసు ప్రతాపరెడ్డి ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డితో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా సభ విజయవంతం కోసం పలు అంశాలను చర్చించారు.

## ముఖ్యమంత్రి సభను విజయవంతం చేయండి

**టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే కాలవ పిలుపు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో నేడు (10వ తేదీన) ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షత న నిర్వహిస్తున్న "సూపర్ సిక్స్ సూపర్ హిట్" సభ కు అశేషంగా తరలివచ్చి సభను విజయ వంతం చేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు తెలుగుదేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి, నియోజకవర్గ పరిశీలకులు ఉమా మహేశ్వర రావు, తెలుగురైతు రాష్ట్ర అధ్యక్షులు మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, కొండారెడ్డి లతో కలిసి ఆయన ముఖ్యమంత్రి సభ సన్నద్ధం పై మాట్లాడారు. గత ఐదేళ్ల వైకాపా ప్రభుత్వం లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో రాయలసీమ తీవ్రంగా నష్టపోయిందని ఆరోపించారు. వైకాపా రాక్షస పాలనతో విసిగి వేసారిన ప్రజలు గత ఎన్నికల్లో టీడీపీ కూటమికి అఖండ మేజార్టీతో పట్టం కట్టారని తెలిపారు. అందుకు తగిననట్టుగానే చంద్రబాబు ప్రజలకు నచ్చిన, మెచ్చిన విధంగా సుపరిపాలన అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాట పట్టించారన్నారు. పేదరిక నిర్మూలనలో భాగంగా ఎన్నికల ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే ఐదింటిని అమలు చేసినట్లు తెలిపారు.



అందుకే అనంతపురంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నిర్వహించే సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం చరిత్రలో ఓ ముఖ్య ఘట్టంగా నిలిచి పోతుందన్నారు. కావున టీడీపీ శ్రేణులు ప్రభుత్వం నుండి లబ్ది పొందిన వారందరినీ సభకు వచ్చేలా చేసి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాయదుర్గం నుండి మహిళలు, బడుగు బలహీన వర్గాల ప్రజలు, రైతులు భారీగా తరలి రావడానికి ఉత్సాహం చూపుతున్నారని మాజీ మంత్రి ఉమామహేశ్వర రావు అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షులు పసుపులేటి రాజు, మండల కన్వీనర్ కురుబ హనుమంతు, బండి క్రిష్ణ మూర్తి, పొరాళు పురుషోత్తం, గాజుల వెంకటేశులు, కడ్డిపుడి మహబూబ్ బాషా, బండి భారతి, కౌన్సిలర్లు ప్రశాంతి, బుళ్లారి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.







## ప్రతిష్ఠాత్మక సభకు పటిష్ట ఏర్పాట్లు..

**సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ కార్యక్రమానికి తరలిరానున్న అతిరథ మహారధులు**

**ఏర్పాట్లను పూర్తి చేయడంలో తలమునకలైన కూటమి శ్రేణులు...**

**మంత్రుల వరస సమీక్షలతో బిజీ బిజీ...**

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగంపై ఉత్కంఠ...**

**పోలీస్ వలయంగా మారిన అనంత...**

**రాష్ట్ర డిజిపి క్షేత్రస్థాయి పర్యవేక్షణతో అప్రమత్తమైన పోలీస్ బలగాలు...**

**ట్రాఫిక్ మళ్లింపు... డ్రోన్ కెమెరాలతో నిఘా...**

**అనంతపురం మేజర్ న్యూస్ ప్రతినిధి :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ప్రధాన కారణమైన సూపర్ సిక్స్ పథకాలను 15 నెలల వ్యవధిలోనే సమర్థవంతంగా అమలు చేయడంతో రాష్ట్ర ప్రభుత్వం అనంతపురం వేదికగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభకు అంకురార్పణ చేసింది. దాదాపు 3.5 లక్షలమంది తరలివస్తారన్న అంచనాతో కూటమి పార్టీలు పండుగ వాతావరణంలో ఈ సభను నిర్వహించేందుకు భారీ ఏర్పాట్లు చేస్తోంది. కని విని ఎరగని విధంగా ఈ విజయోత్సవ సభను నిర్వహించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నిటిని చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్న సంకేతాన్ని ఇవ్వడమే కాకుండా... ప్రతిపక్ష వైసిపి ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తోందని చెంపపెట్టుగా చెప్పాలని సంకల్పించింది. సభ ప్రాంగణం వద్ద భూమి పూజ వద్ద నుంచి అన్ని కార్యక్రమాలలో కూటమి ప్రభుత్వ పెద్దలు, ముఖ్యంగా మంత్రులు, జిల్లాకు చెందిన శాసనసభ్యులు పాల్గొంటున్నారు. జిల్లాకు చెందిన మంత్రులు పయ్యావుల కేశవ్, సబితమ్మ, సత్య కుమార్ యాదవ్, జిల్లా ఇన్చార్జి మంత్రి టీజీ భరత్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసులు, జనసేన ఎమ్మెల్సీ పిడుగు హరిప్రసాద్, ప్రోగ్రాం కమిటీ సభ్యులు కేకే, టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకట శివుడు యాదవ్, జనసేన జిల్లా అధ్యక్షులు, అహుడా చైర్మన్ టీసీ వరుణ్, బిజెపి జిల్లా అధ్యక్షులు రాజేష్ తదితరులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యేలు దగ్గుపాటి వెంకటప్రసాద్, కళ్యాణ్ దుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, బండారు శ్రావణి, పల్లె సింధూర, ఎమ్మెస్ రాజు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించారు.

**తరలిరానున్న అతిరథ మహారధులు..**

సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ రేంజ్ లో అమలు చేస్తూ ప్రజా మన్ననలు పొందామని రాష్ట్ర ప్రభుత్వం నేడు అనంత వేదికగా నిర్వహిస్తున్న విజయోత్సవ సభకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో పాటు రాష్ట్ర మంత్రులు కేంద్ర మంత్రులు, కూటమి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు డైరెక్టర్లు తరలిరానున్నారు.

**పోలీస్ వలయంగా మారిన అనంత..**

అనంతపురం జిల్లా కేంద్రం సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయోత్సవ సభ నేపథ్యంలో పోలీస్ వలయంగా మారింది. రాష్ట్ర డిజిపి క్షేత్రస్థాయిలో పర్యవేక్షిస్తూ ఉండడంతో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు బలగాలు అప్రమత్తమయ్యాయి. ట్రాఫిక్ మళ్లింపు తో పాటు డ్రోన్ కెమెరాలతో పోలీసులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేశారు.

**ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రసంగంపై ఉత్కంఠ..**

కూటమి ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ఇచ్చిన హామీలను ఒకటిన్నర ఏడాదిలోనే సమర్థవంతంగా అమలు చేస్తున్నప్పటికీ వైసీపీ దుష్ప్రచారం చేస్తోందని కూటమి పెద్దలు మండిపడుతున్నారు. ఈ విజయోత్సవ సభ వేదికగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసే ప్రసంగంపై రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది.

## మంత్రులకు, ఎమ్మెల్యేలకు అల్పాహారం ఇచ్చిన ఎమ్మెల్యే సురేంద్రబాబు

**మంత్రులను, ఎమ్మెల్యేలను సన్మానించిన ఎమ్మెల్యే అల్లుడు రాహుల్ ఆదిత్య**

**అలిమినేని ఆధ్వర్యంలో సీఎం సభకు భారీ ఏర్పాట్లు**

**కళ్యాణదుర్గం టౌన్, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు నివాసంలో రాష్ట్ర మంత్రులకు సహచర ఎమ్మెల్యేలకు అల్పాహార విందును ఏర్పాటు చేశారు. రాష్ట్ర మంత్రులకు ఎమ్మెల్యేలకు, ఎమ్మెల్యే సురేంద్రబాబు అల్లుడు రాహుల్ ఆదిత్య మంత్రులకు ఎమ్మెల్యేలకు సన్మానం చేసి ఘన స్వాగతం పలికారు. అనంతపూర్లో జిల్లా కేంద్రంలో శ్రీనగర్ కాలనీలో జిఎంఆర్ గ్రౌండ్ ఇంద్రప్రస్థలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే సురేంద్రబాబు, అల్లుడు టిడిపి సీనియర్ నాయకులు ధర్మతేజ ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే సురేంద్రబాబు నివాసంలో మంత్రులు, సహచర ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు తన బృందంతో గత 17 రోజుల నుండి సీఎం సభను



విజయవంతం చేయడానికి అహర్నిశలు సమిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాకకు ఎమ్మెల్యే అన్నీ తానే చూసుకోవడం తో అధిష్టానం కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్ర బాబు పై ప్రశంసలు కురిపించారు. ఎమ్మెల్యే అల్పాహార విందులో మంత్రులు వంగలపూడి అనిత, సవితమ్మ, పయ్యావుల కేశవ్, సత్య కుమార్, గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర పార్టీ పల్లా శ్రీనివాస్ యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెస్ రాజు, దగ్గుబాటి వెంకట్ ప్రసాద్, బండారు శ్రావణి, పత్తిపాటి పుల్లారావు, అమర్నాథ్ రెడ్డి తదితరి పార్టీ సీనియర్ నాయకులకు ఎమ్మెల్యే సురేంద్రబాబు తన స్వగృహం బృందావని నివాసంలో వీరందరూ పాల్గొన్నారు.

# పొదుపు సంఘం నిధులు సొంత అవసరాలకు మళ్లింపు..

### అధికారులను ఆశ్రయించిన సంఘ సభ్యులు..



**పుట్టపర్తి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన బుక్కపట్నం గ్రామంలోని శ్రీ సంతోష్ మహిళా పొదుపు సంఘం నిధులను సంఘానికి చెందిన లీడర్ సొంత అవసరాలకు వాడుకున్నారని ఆ సంఘానికి చెందిన సభ్యులు అధికారులకు ఫిర్యాదు చేశారు. వివరాలలోకి వెళితే శ్రీ సంతోష్ మహిళా పొదుపు సంఘం మరియు గ్రామ సంఘానికి లీడర్ గా వ్యవహరిస్తున్న కోమల అనే మహిళ తమ సంఘానికి చెందిన 7,75,000 రూపాయలను తన సొంత ఖాతాలకు మళ్లించుకున్నారని, సంఘంలోని సభ్యులకు తెలియకుండా పెద్ద ఎత్తున నిధులు డ్రా చేసుకున్నారని సంఘ సభ్యులు నాగజ్యోతి, అశ్విని, మున్నీర, చంద్రకళ, శాంతమ్మ, జయంతి, సుభద్ర భాయ్, సాహిని తదితరులు వాపోయారు. మంగళవారం సదరు మహిళలు పుట్టపర్తిలో విలేకరులతో మాట్లాడుతూ బుక్కపట్నం గ్రామంలోని శ్రీ సంతోష్ మహిళా పొదుపు సంఘం ఆర్థిక లావాదేవీలను పర్యవేక్షించిన కోమల అనే సంఘం లీడర్ గత ఏడాది జనవరి నుంచి ఈ ఏడాది ఫిబ్రవరి వరకు సంఘం ద్వారా వసూలు కాబడిన మొత్తాన్ని తన ఖాతాలకు జమ చేసుకుందన్నారు. పొదుపు, సీఐఎఫ్, అంతర్గత అప్పు, గ్రామ సంఘం నిధి, బ్యాంకులో ఉన్న నిల్వ మొత్తం 7,75,802 రూపాయల నిధులను సొంత ఖాతాలకు మళ్లించుకొని డ్రా చేసుకున్నదన్నారు. సంఘానికి చెందిన నిధులను వాడుకున్న కోమల పై రెండు నెలల క్రితం బుక్కపట్నం పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశామని, పోలీసు అధికారుల సూచన మేరకు ఇల్లు అమ్మివేసి సంఘానికి డబ్బులు చెల్లిస్తానని చెప్పి ఇప్పటివరకు చెల్లించ లేదన్నారు. ఈ విషయంపై సోమవారం ఎస్పీ కార్యాలయంలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేయడం జరిగిందని సంఘ సభ్యులు పేర్కొన్నారు. డిఆర్డిఏ కార్యాలయ జిల్లా అధికారికి సైతం ఫిర్యాదు చేసామన్నారు. సంఘానికి చెందిన నిధులను సొంత ఖాతాలకు మళ్ళించుకున్న కోమల నుంచి తమకు డబ్బులు ఇప్పించాలని కోరడం జరిగిందన్నారు. సీసీ విశాలాక్షి, బుక్ కీపర్ల వల్ల మాకు అన్యాయం జరిగిందని, అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ విషయంపై డిఆర్డిఏ పీడీ నరసయ్య మాట్లాడుతూ శ్రీ సంతోష్ మహిళా పొదుపు సంఘం సభ్యులు అక్కడ జరిగిన బాగోతంపై తమకు ఫిర్యాదు చేశారని, మహిళల ఫిర్యాదు మేరకు విచారణకు కమిటీని వేసామని, విచారణ అనంతరం కమిటీ ఇచ్చే నివేదిక మేరకు చర్యలు తీసుకొని సంఘ సభ్యులకు న్యాయం చేస్తామన్నారు.

## ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం సందర్భంగా... ఆధునిక చికిత్స పద్ధతులపై అవగాహన సదస్సు




**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఫిజియో థెరపీ సందర్భంగా పట్టణం లోని స్థానిక ఆర్పిజి టి రోడ్ లోని అంజన్ ఫిజియో థెరపీలో డాక్టర్ అంజన్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఆధునిక చికిత్స పద్ధతులపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బెంగళూరు ప్రాంతానికి చెందిన (స్పైన్) సర్జన్ డాక్టర్ వి గోపాల్ పాల్గొన్నారు. ఇందులో భాగంగా వెన్నెముకకు సంబంధిత వ్యాధులపై అదేవిధంగా ఆధునిక చికిత్స వాటి పద్ధతుల గురించి వివరించారు. అనంతరం డాక్టర్ అంజన్ కుమార్ కు తోటి వైద్యులచే సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు అనిల్ కుమార్, సతీష్, వెంకటేష్, ఇమ్రాన్, ఇర్ఫాన్, ఉన్ని కృష్ణ, మహిళా వైద్యురాలు సుమయ, శిరీష, పరిమళ, శ్రీలక్ష్మి పాల్గొన్నారు.

## లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**కదిరి, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీమత్ ఖాద్రీ లక్ష్మి నరసింహ స్వామి దర్శన నిమిత్తం మంగళవారం ఆలయానికి విచ్చేసిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జీవి ఆంజనేయులుకు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఆలయం లో స్వామి వారి ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. పూజల అనంతరం ఆలయ అర్చకులు ప్రభుత్వ విప్ కు స్వామి వారి తీర్థప్రసాదాలు అంద జేయడంతో పాటు శేష వస్త్రం కప్పి సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని బహూక రించారు. లక్ష్మి నరసింహస్వామి స్వామివారిని దర్శించుకున్న వారిలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బంగారు రాజు, బిజెపి ప్రోగ్రాం ఆర్గనైజింగ్ సెక్రెటరీ పాతూరు నాగభూషణం తదితరులు ఉన్నారు.

## సీఎం సభ చరిత్రలో నిలపడమే మూడు జెండాల ఎజెండా : హరీష్ బాబు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్య క్షతన అనంతపురంలో నిర్వహిస్తున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం జిల్లా రాజకీయ చరిత్రలో శాశ్వతంగా నిలిచి పోయేలా విజయ వంతం చేయాలని, కూటమి పక్షాల మూ డు జెండాల ఎజెండా గా ప్రతి ఒక్కరూ బాధ్యత చేపట్టాలని మంగళవారం స్థానిక బిజెపి కార్యాల యంలో నిర్వహి ంచిన ప్రత్యేక సమావేశంలో మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు ఎంపీపీ ఆదినా రాయణ యాదవ్ పిలుపు నిచ్చారు. కూటమి పక్షాలు గత ఎన్నికలలో ప్రకటిం చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకా లను అనతి కాల ములోనే అమలుచేసి , రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను చాటుకుంది అన్నారు. రాయలసీమ సమగ్రా భివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వానికి గల ప్రాధాన్యతను చాట డానికి రాష్ట్రంలో ప్రధమంగా సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని అనంతపురంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కూటమి పక్షాలు ఐకమత్యంగా ఈ కార్యక్ర మం విజయ వంతం చేయడానికి పాటుపడాలన్నారు. సభకు తరలివచ్చి నాయకులు, కార్య కర్తలు, అభిమానులు ఎటువంటి అసౌక ర్యాలకు గురికాకుండా సభ అనంతరం క్షేమంగా వారి గ్రామాలకు చేర్చేలా అన్ని చర్యలు చేపట్టడం జరిగిం దన్నారు. మంత్రి సత్య కుమార్ యాదవ్. పరిటాల శ్రీరామ్, మధుసూదన్ రెడ్డి చొరవతో మండలానికి సుమారు 70 పశువు లను కేటాయిం చడం జరిగిందన్నారు. సభకు హాజరయ్యే ప్రతి ఒక్కరూ క్రమశి క్షణతో మెలగాలని కోరారు. ఈ కార్య క్రమంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమం మండల ఇంచార్జ్ డోలా రాజారెడ్డి, సాకే ఓబులేసు, బిజెపి మండల అధ్యక్షులు అంజన్ రెడ్డి, సీనియర్ నాయకులు మాలపాటి రామకృష్ణ, గంగాధర్ రెడ్డి, రాజు, పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# ముద్దిరెడ్డిపల్లిలో మట్టి డాన్?

### పెన్నా నది లో అక్రమంగా మట్టి త్రవ్వకాలు

### ట్రాక్టర్ల లో మట్టి రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్న వైనం,







**హిందూపురం మేజర్ న్యూస్:** మున్సిపల్ పరిధిలోని ముదిరెడ్డిపల్లి చెందిన ఓ వ్యక్తి పెన్నా నది ఒడ్డున అక్రమంగా జెసిబి యంత్రాలతో మట్టి త్రవ్వకాలు చేసి ట్రాక్టర్ల ద్వారా రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. ఎలాంటి అనుమతులు లేకుండా నన్ను ఎవరి ఏమి చేస్తారన్న ధీమాతో ముద్ది రెడ్డిపల్లి సమీపంలో ఎప్పుడు పడితే అప్పుడు జెసిబి యంత్రాల ద్వారా మట్టిని త్రవ్వి ట్రాక్టర్ ద్వారా లేఔట్లకు తరలించి అక్రమంగా సొమ్ము చేసుకుంటున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గత కొన్ని నెలలుగా అక్రమ మట్టి దందా చేసి మట్టి డాన్ గా వెలగొందుతున్నట్లు ఆరోపణలు వినపడుతున్నాయి. మట్టి త్రవ్వకాలు చేపడితే తప్పనిసరిగా సంబంధిత అధికారుల అనుమతి తీసుకోవాలి అయితే అందుకు భిన్నంగా అధికారులకు కళ్ళు కప్పి మట్టి దందా మూడు పువ్వులు ఆరు కాయలుగా చేసుకుంటున్నట్లు విమర్శలు వ్యక్తం అవుతు న్నాయి. ఇదిలా ఉండగా మంగళవారం ఎలాంటి అనుమతులు లేకుండా పెన్నా నదిలో జెసిబి యంత్రం ద్వారా మట్టిని త్రవ్వి ట్రాక్టర్లు ద్వారా ఓ ప్రాంతా నికి రవాణా చేశారు. మంగళవారం సాయంత్రం కొంతమంది గమనించి అక్రమంగా మట్టి తరలిస్తున్న ప్రాంతానికే వెళ్లి అనుమతులు తీసుకున్నారా అంటూ ఆరా తీస్తే అక్కడున్న వారు సమాధానం చెప్పలేకపోయారు. అనుమతులు లేకపోవడంతో వెంటనే అక్కడ నుండి ట్రాక్టర్లో వెళ్లిపోయాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని ముద్దిరెడ్డి పల్లెలో జరుగుతున్న అక్రమ మట్టి దందాను అరికట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

## వైసిపి నాయకుల బైకు ర్యాలీ



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధ్యక్షు లు జగన్మో హన్ రెడ్డి పిలుపు మేరకు కదిరి నియోజ కవర్గ ఇంచార్జ్ మక్బూల్ అహ్మద్ ఆధ్వర్యంలో జరుగు తున్న అన్నదాత పోరు కార్యక్రమానికి వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు, నాయ కులతో కలిసి బైకు ర్యాలీగా కదిరికీ తరలి వెళ్లారు. కూటమి ప్రభుత్వం రైతన్నలకు యూరియా అందిం చకుండా మోసం చేస్తుందని ఆరోపిం చారు. కార్యక్రమంలో సర్పంచ్ హైటెక్ రమణ, మాజీ సింగల్ విండో ప్రెసిడెంట్ ఆదిమూర్తి, పో రెడ్డి వెంకట్ రెడ్డి, మైనారిటీ నాయకులు బావ ఖాన్, నాగభూషణ, జెసిబి సూరి, మాజీ సర్పంచ్ రమణారెడ్డి, ఎంపీటీసీ భాస్కర్ రెడ్డి లతోపాటు పలువురు నాయకులు, కార్యక ర్తలు పాల్గొన్నారు.

## చీకిరేవులపల్లిలో నానో యూరియా పై అవగాహన



**అమడగూరు, మేజర్ న్యూస్:** నానో యూరియా పై చీకిరేవులపల్లి లో రైతులకు మంగళ వారం మండల వ్యవసాయ అధికారి వెంకటరమణ చారి అవగాహన కల్పిం చారు. ఏవో మాట్లా డుతూ ప్రతి రైతు అవసరానికి మించి యూరియా ఎరువులు వాడుతున్నారు. ఇలా వాడటం వలన భూమికి, వాతావ రణం కలుషితం అవుతుందన్నారు. మానవుని ఆరోగ్యం కూడ చెడిపోతుందని, కాన్సర్ వంటి రోగాలు వచ్చే అవకాశం ఉంద న్నారు. యూరియా కి బదులుగా నానో యూరియాని కూడా వాడి పంటలో దిగుబడి సాధించ వచ్చని తెలిపారు. నానో యూరియా ని ఎ పంట లో అయిన పిచికారీ చేయవచ్చని, ఎ పంటలో అయిన విత్తిన 20 రోజుల తర్వాత ఒకసారి, 45 రోజుల తర్వాత ఒకసారి పిచికారీ చేసు కోవచ్చున్నారు. అందరూ నానో యూరియా వాడాలని రైతులకు అవగాహన కల్పించారు.

## యూరియా కోసం అగచాట్లు



**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఓరువాయి రైతు సేవ కేంద్రంలో యూరియా బస్తాలను తహసిల్దార్ జమానుల్లా ఖాన్, ఏవో లక్ష్మి ప్రియ, టిడిపి నాయకులు దేవేంద్ర గౌడ్ చేతుల మీదుగా రైతన్నలకు పంపిణీ చేశారు. యూరియా కోసం రైతులు క్యూలైన్లలో బారులు తీరారు. కేవలం 250 ప్యాకెట్లు మాత్రమే రావడంతో రైతన్నలు నిరుత్సా హంతో వెనుతిరిగారు. ఓరువాయి పంచా యతీ వ్యాప్తంగా దాదాపు 1500 బస్తా లు అవసరం ఉన్న కొద్దిపాటిగా యూరి యా రావడంతో రైతన్నలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న తాధికారులు స్పందిం చి రైతులందరికీ యూరియా ప్యాకెట్లు పంపిణీ చేయాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## రైతులకు నానో యూరియాపై అవగాహన



**తలుపుల, మేజర్ న్యూస్:** మండలంలోని కొరు గుట్టపల్లి గ్రామం రైతులకు వ్యవసాయ అధికారి నాగ మధుసూదన్ నానో యురియా వాడకంపై అవగాహన కల్పిం చారు. వ్యవసాయ అధికారి నాగ మధు సూదన్ మాట్లాడుతూ వరి సాగు చేసిన రైతులు యూరియాకి బదులుగా నానో యూరియాని రెండు నుంచి నాలుగు ఎంఐ లీటర్ నీటికి కలుపు కొని పిచ్చిగారి చేసు కోవాల్సిందిగా సూచిం చడం జరిగింది . ప్రస్తుతం యూరియా కు బదులు గా నానో యూరియాను యూరియాకు ప్రత్యామ్నాయంగా వాడుకోవచ్చని తెలియజేశారు.

# సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ విజయవంతం చేద్దాం

**- సూపర్ సిక్స్ పథకాలతో ఆంధ్రప్రదేశ్‌కు స్వర్ణయుగం!**
**- మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు**




శ్రీ సత్యసాయిజిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్: రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, 10న అనంతపురంలో నిర్వహించనున్న సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ సభ విజయవంతం చేయాలని మంత్రి కార్యాలయ ఇన్చార్జి హరీష్ బాబు పిలుపునిచ్చారు. మంగళవారం ధర్మవరం నియోజకవర్గంలోని తాడిమర్రి, ముదిగుబ్బ, బత్తలపల్లి, ధర్మవరం రూరల్ మండలాల్లోని నాయకులు కార్యకర్తలు లతో బీజేపీ పార్టీ కార్యాలయాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహించారు. సమావేశాలకు ఆయా మండలాల బీజేపీ అధ్యక్షులు అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మంత్రి నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా సభ విజయవంతం కోసం తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర చర్చ జరిగింది. జన సమీకరణ, కార్యకర్తల సమీకరణ, భద్రతా ఏర్పాట్లు, వాహన సదుపాయాలు మరియు స్థానిక నాయకత్వంతో సమన్వయం వంటి అంశాలపై విశదీకరణగా చర్చించారు.ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ బుధవారం అనంతపురంలో జరుగనున్న సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్ సభ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయ చరిత్రలో ఒక మైలురాయి కానుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అమలు అవుతున్న సూపర్ సిక్స్ పథకాలు ద్వారా ప్రతి ఒక్కరికీ సంక్షేమం చేరాలని, ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి దిశగా నడిపించడంలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ఎంతో కీలకమని హరీష్ బాబు పునరుద్ఘాటించారు. ఈ సమావేశాల్లో కార్యదర్శులు, మండలాల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, మహిళా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# రక్త దానం చేయండి.. ప్రాణ దాతలుగా నిలవండి

**- ధర్మవరం వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రక్తదానం చేసి, ప్రాణదాతలుగా నిలవాలని వన్ టౌన్ సిఐ నాగేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని స్థానిక ఎల్ పి సర్కిల్ లోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ఏపీ ఎస్ ఎఫ్ వారి ఆధ్వర్యంలో రజని హెల్పింగ్ హాండ్స్, రక్తబంధం వారి సౌజన్యంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధర్మవరం వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ అధ్యక్షత వహించగా, ఏపీ ఎస్ఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ ఆకుల రాఘవేంద్ర, కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున, అడ్వకేట్ సుమలత, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైట్ ప్రతినిధులు పాల్గొన్నారు. అనంతరం సీఐ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ రక్త దాన ఆవశ్యకతను విద్యార్థినులు, యువత తెలుసుకోవాలని, ఒకరు రక్త దానం చేస్తే ముగ్గురి ప్రాణాలను కాపాడుకోవచ్చున్నారు. ఏపీ ఎస్ ఎఫ్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులుశ్రీ ఆకుల రాఘవేంద్ర మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రక్త దానం చేయండి - ప్రాణదాతలు కండి అని మనిషి ప్రాణాన్ని కాపాడగల శక్తి డాక్టర్ దగ్గర ఉన్న మందుల్లో కాదు, మన దగ్గర ఉన్న రక్తంలో ఉంది. అందుకే రక్త దాత ప్రాణదాతతో సమానమని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ మల్లికార్జున మాట్లాడుతూ 12.5 శాతము హిమోగ్లోబిన్ కలిగి ఉన్న ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి రక్తదానం చేయొచ్చని, రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. అడ్వకేట్ సుమలత మాట్లాడుతూ రక్తాన్ని ఎక్కడైనా ఫ్యాక్టరీలలో కృత్రిమంగా తయారు చేయలేమని, అది మనిషి నుండే లభిస్తుందని అందుకే రక్తదానం చాలా గొప్పదని తెలియజేశారు. ఏపీఎస్ఎఫ్ శ్రీ సత్య సాయి జిల్లా కార్యదర్శి బండి శివ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైట్ ప్రతినిధులు భాస్కర్, మెడికల్ ఆఫీసర్ నిఖిల్ ఆధ్వర్యంలో రక్త గ్రూపు నిర్ధారణ, రక్తదానంపై అవగాహన చేశారు. అనంతర రక్తదానం చేసిన దాతలకు 1లక్ష రూపాయలు ప్రమాద బీమాను, ప్రశంస పత్రాన్ని, మెమెంటో, శాలువాలతో సత్కరించారు. రక్తదాతలకు పండ్ల రసాన్ని, బిస్కట్లు, పండ్లు, చిరు కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, ఏపీ ఎస్ ఎఫ్ నాయకులు పవన్ కుమార్, హరి, రాము, దినేష్, స్వామి, విద్యార్థినులు పాల్గొన్నారు.

# జీతం కోసం టీచర్ పోరాటం

**డీఈఓ ఆఫీస్ ఎదుట టీచర్ సోమశేఖర్ నిరసన**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్** జీతం కోసం హిందీ టీచర్ సోమశేఖర్ మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తాను 6- 1- 1989 న ఎం.పి.ఆర్ డ్యాం లో ఉన్న నిర్మల స్కూల్ లో హిందీ స్కూల్ అసిస్టెంట్ గా జాయిన్ అయ్యాను. 2003 లో స్కూల్ కరస్పాండెంట్ కుమారుడు పి. ధీరజ్ రెడ్డి పరీక్షల్లో కాపీ కొడుతుంటే తాను పట్టుకున్నానని, దీంతో అతనికి నేను క్షమాపణ చెప్పాలని యాజమాన్యం పట్టు పట్టిందన్నారు. ఆ తర్వాత 2004 లో వారికి బీఈడీ కాలేజ్ వచ్చిందని, అందులో ఫ్యాకల్టీగా చూపుకోవడానికి నా భార్య ఎంఈడి సర్టిఫికెట్ ని అడిగారని, ఈ రెండింటికి తాను నిరాకరించడం జరిగిందన్నారు. దీనిని యాజమాన్యం మనసులో పెట్టుకొని 2005 మార్చి 1 నుండి విధులకు రాకుండా అడ్డుకున్నారన్నారు. అప్పటి నుండి 2012 మే 12 వరకు తనకు జీతం ఇవ్వలేదన్నారు. ఆ తర్వాత కోర్టు ఆదేశాలతో జాయిన్ అయ్యానన్నారు. కానీ సర్వీస్ రెగ్యులరైజ్ చేయలేదన్నారు. ఆ తర్వాత 2013 అక్టోబరు లో మెడికల్ లీవ్ పెట్టినానని, అప్పుడు లీవ్ లెటర్ ను అధికారులకు పంపకుండా చించి పారేశారన్నారు. ఆ తర్వాత నా పోస్టును గవర్నమెంట్ కు సరెండర్ చేస్తూ జీతాలు నిలిపివేశారన్నారు. అప్పుడు 50 రోజుల నిరాహార దీక్ష ఫలితంగా విధులు జాయిన్ అయ్యాను. తనకు జరిగిన అన్యాయంపై గత 21 సంవత్సరాలుగా జిల్లా విద్యాశాఖ అధికారి, ఆర్జెడి కార్యాలయం చుట్టూ తిరుగుతూ వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అంతేకాకుండా జిల్లా కలెక్టర్ కి కూడా అందజేయడం జరిగిందన్నారు. కానీ ఇంతవరకు న్యాయం జరగలేదన్నారు. సి ఎఫ్ ఎం ఎస్ ద్వారా ఓల్డ్ పే స్కేల్ చేయటం కష్టంగా ఉన్న కారణంగా ఫైనాన్స్ డిపార్ట్మెంట్ వారు 9-1-2019 మరియు 1-1-2020 లో తన సర్వీసును రెగ్యులరైజేషన్ చేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు ఇచ్చిన కూడా ఫలితం లేదన్నారు. ఆర్జెడి ఉత్తర్వులు ద్వారా పి ఆర్ సి లను సవరిస్తూ సబ్సెంట్ అరియర్స్ ని చట్ట ప్రకారం చేయమని ఆదేశించి ఉన్నారన్నారు. అప్పుడు నాటి డిఈఓ నా జీతభత్యములు చెల్లించుటకు ప్రభుత్వ నియమనిబంధనలు మేరకు చర్యలు తీసుకుంటామని ఒక పత్రికకు తెలియజేశారన్నారు. కానీ ఇప్పటికీ ఫలితం లేదన్నారు. 2017లో హెచ్ఎం గా ప్రమోషన్ రానున్న సమయంలో నాపై ఏదో ఒక కేసు పెండింగ్లో ఉందని ప్రమోషన్ ఇవ్వలేదని డీఈఓ కార్యాలయం అధికారులు తెలుపుగా 23-9-2017 న నాపై ఏ కేసు నమోదు కాలేదని అప్పడవిట్ ద్వారా డీఈఓ కు తెలియజేశానన్నారు. అసత్యాలు తప్ప సత్యాలు చెప్పటం రాని, అలాగే 2011లోనే తొలగించబడాల్సిన కరస్పాండెంట్ అవినీతిగా డీఈవో ఆశీస్సులతో కొనసాగుతూ.... చెప్పిన మాటకు విలువ నిచ్చారు. కానీ నా బాధను పట్టించుకోలేదన్నారు. కనీసం ఇప్పటికైనా నా సమస్యను పరిష్కరిస్తారా లేదా అని విద్యాశాఖ అధికారులు సమాధానం చెప్పాలన్నారు. లేనిపక్షంలో నా భవిష్యత్తు కార్యచరణను ప్రకటిస్తానని హెచ్చరించారు.

## రైతులకు యూరియా పంపిణీ



**తాడిమర్రి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో మంగళవారం కూటమి నాయకులు అద్వర్యంలో రైతులకు యూరియా పంపిణి చేశారు. . ఉదయం నుంచే వ్యవసాయ కార్యాలయం వద్ద రైతులు బారులు తీరారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి శేఖర్ నాయక్ , తహసిల్దార్ బాస్కర్ రెడ్డి మాట్లాడుతూ, "ఈ ఏడాది రైతులకు ఎరువుల కొరత లేకుండా చూసేందుకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ప్రతి రైతుకు అవసరమైన యూరియా, డీఏపీ వంటి ఎరువులు సకాలంలో అందుబాటులో ఉంటాయి. రైతులు దళారులను ఆశ్రయించకుండా, నేరుగా వ్యవసాయ కార్యాలయంలోనే సబ్సిడీ ధరలకు ఎరువులు పొందవచ్చని" తెలిపారు.ప్రతి రైతు తమ ఆధార్ కార్డు మరియు పట్టాదారు పాస్ బుక్ తీసుకువచ్చి తమ పేరును నమోదు చేసుకోవాలని అధికారులు సూచించారు. నిబంధనల ప్రకారం ప్రతి రైతుకు కేటాయించిన యూరియా బస్తాలను పారదర్శకంగా పంపిణీ చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల కన్వీనర్ కుచి రాము, టిఎన్టి యూ సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటి మడుగు హర్ష వర్ధన్, గంగలకుంట గోపాల్ రెడ్డి బిజెపి మండల కన్వీనర్ రామోహన్, రవీంద్ర రెడ్డి, వన్నురెడ్డి , రంగయ్య, నాగార్జున ,తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ విజయవంతానికి కలిసి రండి

**- 33 వ వార్డులో ఇంటింటికి వెళ్లి పత్రికా ప్రకటన**



**ధర్మవరం టౌన్ మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొని సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమాన్ని బుధవారం అనంతపురంలో బుధవారం భారీ ఎత్తున చేపడుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని 33 వ వార్డు టిడిపి నాయకులు మార్కెట్ రహీం పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర మంత్రి లోకేష్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ తో పాటు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు భారీ ఎత్తున హాజరవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అందులో భాగంగా టిడిపి నాయకులు మార్కెట్ రహీం, మహబూబ్బాషా, గోసాల శ్రీరామ్, పూజా మొబైల్ సాయి, రవూఫ్, వెంకటేష్, దాదు, రమణ, రామచంద్ర తదితరులు తో పాటు భారీ ఎత్తున మహిళలు సైతం ఇంటింటికి వెళ్లి సూపర్ సిక్స్ సూపర్ హిట్ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. అపార అనుభవం గల చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని మరింత ముందుకు నడిపించేందుకు మనందరి శ్రేయస్సు కోసం పనిచేస్తున్నందున మనందరం కలిసి ఆయన కార్యక్రమంలో పాల్గొని బాసటగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి నాయకులు కోరారు. ఇంటింటికి వెళ్లి ఆహ్వానిస్తుండడంతో ప్రజల నుంచి కూడా భారీ స్పందన లభించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి ఫ్లో మీటర్ల అందజేత



**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి పరిధిలో ఉన్న పీడియాట్రిక్ వార్డుకు నగరానికి చెందిన హృదయ ఆసుపత్రి డాక్టర్ శ్రీనివాసులు ఫ్లోమీటర్లను మంగళవారం అందజేశారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని పీడియాట్రిక్ వార్డుకు ప్రస్తుతం అవసరమైన ఫ్లోమీటర్ల కోసం ఆయనను సంప్రదించగా ఆయన 50 ఫ్లో మీటర్లను అందజేశారు. 100 ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కేఎల్ సుబ్రహ్మణ్యం కు ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత సీఐ రజాక్, వైద్యులు సంజీవప్ప, ప్రవీణ్ దీన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.డి.టీ . సేవలు కొనసాగేలా చూడండి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ఆర్డిటి సేవలు యధావిధిగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని మంగళవారం జిల్లా కేంద్రంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు , అనంతపురం ఇన్చార్జి మంత్రి టీజీ భరత్ కార్మిక లేబర్ చైర్మన్ వెంకట శివుడు యాదవ్ లను జై భీమ్ సేన ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సూపర్ సిక్స్ సభకు వస్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తూ కేంద్ర ప్రభుత్వంతో చర్చించి ఆర్డిటి సంస్థను అనంతపురం జిల్లాలో యధావిధిగా కొనసాగించే విధంగా కూటమి ప్రభుత్వం నాయకులు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జై భీమ్ సేన రాష్ట్ర అధ్యక్షులు ఆకులేడు చిన్న ఓబులేసు,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు చెన్నంపల్లె ఓబులేసు,జై భీమ్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిన్న ఆంజనేయులు,సింగనమల నియోజకవర్గం ఎస్సీ సెల్ లో అధ్యక్షులు డాల్ వీరనారాయణ,టిడిపి జిల్లా తెలుగు యువత నా గురూరు పెద్దన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలు కె.విశ్వనాథ్, వెంకటేష్ ప్రసాద్‌లకు ఘన సన్మానం..

మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం బుల్ల సముద్రం జడ్.పి.హెచ్.ఎస్,ప్రధానోపాధ్యాయులు కె. విశ్వనాథ్ మరియు వెంకటేష్ ప్రసాద్ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులు అందుకున్న సందర్భంగా.. యుటిఎఫ్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి,ఎన్, మాలింగప్ప, వై,జోగప్ప ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలకు పూలమాలలు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జిల్లా యు,టి,యఫ్, భూతన్న, కార్యదర్శి నరసింహప్ప మాట్లాడుతూ..హెడ్ మాస్టర్ గా కల్లూరు విశ్వనాథ్ తాను పనిచేసిన కె.గుండుమల,ఆమిదాలగొంది, బుల్లసముద్రం,ఉన్నత ప్రభుత్వ పాఠశాలలను ఆశ్రమ పాఠశాలలుగా మార్చుతూ పాఠశాలలో విద్యార్థుల విద్యా ప్రమాణాలను పెంచడంలో గాని,ఉపాధ్యాయులతో సన్నిహితంగా మెలగడంలో కానీ,విద్యార్థిని విద్యార్థులకు మౌలిక సదుపాయాలను కల్పించి



పాఠశాల ఎస్ఎస్సి,ఫలితాలలో మడకశిర తాలూకా లోని అగ్ర భాగాన నిలిపిన అపర భగీరథుడు కరణం విశ్వనాథ్ అలాగే వెంకటేష్ ప్రసాద్ కూడా విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి కృషి చేశారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యుటిఫ్,నాయకులు రంగయ్య, ఈశ్వర్,లక్ష్మీనారాయణ, మహేష్,,వెంకటరమణ, గంగప్ప, మహంతి, హనుమంతరాయ, నరసింహ మూర్తి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చీపులేటి ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజ సమారాధన నిర్వహించిన గ్రామస్తులు..



మడకశిర మేజర్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర పట్టణ పరిధిలో గల చీపులేటి గ్రామంలో వెలసిన ఆంజనేయ స్వామికి గ్రామస్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజ మరియు సమారాధన నిర్వహించారు.ఇందులో భాగంగా మొదటగా మంగళవారం తెల్లవారుజాము నుండి ఆలయ ప్రధాన అర్చకులు స్వామికి పంచామృతాభిషేకం సుగంధ ద్రవ్యాలతో అభిషేకం పుష్పాలతో అలంకరణలు చేసి హనుమాన్ చాలీసా సుందరకాండ పారాయ ణలు మహా మంగళహారతులు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద ఎత్తున ఆలయానికి విచ్చేసి ప్రత్యేక అలంకరణలో ఉన్న స్వామి దర్శనం కలిగించుకొని తమ మొక్కుబడులు తీర్చుకున్నారు.తదనంతరం చీపులేటి గ్రామ ఆలయ కమిటీ పెద్దలు తదితరులు ఆలయానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదానము ఫల పుష్ప ప్రసాదాలు అందించారు ఈ కార్యక్రమం లో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం పిలుస్తోంది రా.. కదలి రా ..

### సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభకు ..



తాడిమర్రి, మేజర్ న్యూస్ : నేడు ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు కూటమి ప్రభుత్యం ఆధ్వర్యంలో నిర్వహించనున్న “సూపర్ సిక్స్ – సూపర్ హిట్” సభను విజయవంతం చేయాలని తెదేపా మండల కన్వీనర్ కుచి రాము పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన పార్టి నాయకులతో సమావేశం నిర్వహించారు. అయన మాట్లాడుతూ, నేడు అనంతపురం లో ఈ భారీ సభ జరగనుందని తెలిపారు. ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను ఇప్పటికే విజయవంతంగా అమలు చేసిందని పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పెన్షన్ల పెంపు, తల్లికి వందనం వంటి పథకాలతో ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన వివరించారు. ఈ సభ ద్వారా ప్రభుత్వం సాధించిన విజయాలు, భవిష్యత్తు ప్రణాళికల గురించి ప్రజలకు తెలియజేయనున్నారు. ఈ చారిత్రాత్మక సభకు భారీ సంఖ్యలో ప్రజలు, ముఖ్యంగా మహిళలు హాజరై, తమ ఆశీస్సులను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఎన్టి యూ సి జిల్లా ఉపాధ్యక్షులు ముంటి మడుగు హర్ష వర్ధన్ , వినోద్ కుమార్ , తెదేపా మండల నాయకులు అల్లే పక్కిర రెడ్డి , రవీంద్ర రెడ్డి ,రంగయ్య , ఒబిలేసు, పాపా నాయుడు, బాస్కర్ గౌడ్, పక్కిరిగార్ల గణేష్, మురళి గౌడ్, ప్రతాప్, తదితరులు పాల్గొన్నారు.

## గౌడనహల్లి రైతు సేవా కేంద్రంలో రైతులకు ఎరువులు పంపిణీ చేసిన అధికారులు..



మడకశిర రూరల్ న్యూస్: సత్యసాయి జిల్లా మడకశిర మండలం గౌడనహల్లి పంచాయతీ రైతు సేవా కేంద్రంలో పంచాయతీ పరిధిలోని జమ్మాని పల్లి, తురకవాండ్లపల్లి,గౌడనహల్లి గ్రామాల రైతులకు యూరియ, డిఏపీ, కాంప్లె క్స్, తదితర ఎరువులను ప్రభుత్వ అధికారులు విలేజ్ సిరికల్చర్ అధికారి అనిత విఆర్వో,చరణ్, ఆధ్వర్యంలో రైతులకు ఎటువంటి అసౌకర్యము కలగకుండా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమం లో గౌడనహల్లి పంచాయితీ పరిధిలోని జమ్మానిపల్లి తురకవాండ్ల పల్లి,గౌడనహళ్ళి,టీడీపీ జనసేన బీజేపీ కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సరిపడ యూరియా అందుబాటులో ఉంచుతాం



తాడిమరి, మేజర్ న్యూస్: మండలం లోని రైతులకు అందరికి వ్యవసాయానికి సరిపడా యూరియా అందుబాటులో ఉంచుతాం అని మండల వ్యవసాయ అధికారి శేఖర్ నాయక్ తెలిపారు. 10 రైతుసేవ కేంద్రంలోని రైతులకు తెలియజేయడమేమనగా ఖరీఫ్ రబి సీజన్ లో మీరు పండిస్తున్న పంటలకు సరిపడా ఎరువులు పుష్కలంగా అందుబాటులో ఉంచబడుతాయి ప్రస్తుతం మండలంలోని తాడిమర్రి రైతు భరోసా కేంద్రం, రైతు సేవ కేంద్రంలో నిలువ లు ఉన్నాయి అవి . అందులో యూరియా, డిఏపి , కాంప్లెక్స్ అందుబాటులో ఉన్నాయి. అత్యవసరమైన రైతులు ఇక్కడ నుంచి వినియోగించుకోగలరు సిసిరేవు , నర్సింపల్లి పిన్నదరి, ఏం అగ్రహారం రైతు సేవ కేంద్రాల్లో ఎరువులు రెండు మూడు రోజుల్లో రానున్నాయి రైతులు ఎటువంటి పరిస్థితులలో ఆందోళన చెందవలసిన అవసరం లేదు అని అన్నారు.

## గర్భవతులకు పౌష్టికాహారం



తలుపుల, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని ప్రాథమిక ప్రభుత్వ వైద్యశాల నందు రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గర్భవ తులకు పౌష్టికాహారం అందించడం జరిగింది. ట్రస్టు సభ్యులు మన్సూర్ మాట్లాడు తూ ఉమ్మడి అనం తపురం జిల్లాలోని తలుపుల మండలం పెద్దది అని సుమారు గా 15 నుండి 20 కిలోమీటర్ల దూరం నుండి గర్భవతులు ప్రతి ఒక్క నెల వైద్య నిమిత్తం కోసం ప్రాథ మిక వైద్యశాలకు వస్తున్నారని, అలాగే చెకప్ లు తరువాత మధ్యాహ్న భోజనానికి చాలా ఇబ్బంది పడు తున్నారని గ్రహించి రూరల్ డెవలప్మెంట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో గర్భవతులకు పౌష్టి కాహారం అందిస్తు న్నామని అలాగే తల్లి, బిడ్డ ఆరోగ్యమే ముఖ్యం అని తెలియ జేశారు.గర్భవతులకు, ఆశా కార్యకర్తలకు, వైద్య సిబ్బందికి సుమారుగా 170 మందికి భోజనాలు సదుపాయం కల్పిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వెలుగు ఎపీఎం రమణమ్మ, డాక్టర్ ఆశ్రిత, ఎద్దుల రాముడు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



లేపాక్షి, మేజర్ న్యూస్: మండలంలోని మానేపల్లి, లేపాక్షి 3 రైతు సేవా కేంద్రాలలో మంగళవారం యూరి యా పంపిణి చేయడం జరిగింది. ఈ పంపిణి కార్యక్రమానికి మండ ల స్పెషల్ ఆఫీసర్ సుదర్శన్, హిందూ పురం సహాయ వ్యవసాయ సంచా లకులు కృష్ణయ్య, మండల తాసిల్దార్ సౌజన్య లక్ష్మి పర్యవే క్షించారు. స్పెషలాఫీసర్ సుద ర్శన్ మాట్లాడుతూ యూరియాను అవస రమైన మొత్తదునే ఉపయోగించాలని, అధికంగా ఉపయో గించిన యెడల లాభా లా కన్నా నష్టాలే ఎక్కువ అని రైతులకు తెలియచేశారు. ఏడిఏ కృష్ణయ్య మాట్లాడు తూ యూరియా బదులు నానో యూ రియా ఉపయోగిస్తే, యూరియా ఉప యోగం వలన కలిగే ల్లిస్ నివారించవచ్చని, డ్రోన్ పరికరము యొక్క ఉపయోగ లను మానేపల్లిలో రైతులకు డిమాంస్ట్రే షన్ చేసి చూపించి, వాటి ఉపయోగ వివరాలను, రైతులకు అవసరమైన యూ రియా సరఫరా చేస్తామని, ఆందోళన చెండాల్సిన అవసరం లేదని తెలియచే సినారు. ఇప్పటికే కల్లూరు, మానేపల్లి, లేపాక్షి 3 లు పిఎసిఎస్ సెక్రటరీలకు సరఫరా అయింది. మిగతా రైతు సేవ కేంద్రాలకు కూడా సరఫరా ఐతుందని తెలియచే సారు. అవసరమైన యూరియా సరఫరా చేస్తామని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో అమరేష్, పోలీస్ సిబ్బంది, విఆర్ఓ లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## యూరియా పంపిణీని పరిశీలించిన ఆర్డీఓ



గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండలంలోని కురు మామిడి రైతు సేవా కేంద్రం నందు మంగళవారం యూరియా పంపిణీ కార్యక్రమాన్ని కదిరి ఆర్డీవో వి.వి.ఎస్ శర్మ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ వి.వి.ఎస్ శర్మ మాట్లా డుతూ వరి వేసిన ప్రతి ఒక్క రైతుకు యూరి యా అందే విధంగా తగిన చర్యలు తీసు కోవాలని అదేవిధంగా నూతన టెక్నాలజీతో అందుబాటులోనికి వచ్చినటువంటి నానో యూరియాను గురించి గ్రామ స్థాయిలో ప్రతి ఒక్క రైతుకు అవగాహన కల్పించాలని ఆయన అధికారులను ఆదే శించారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ బాబురావు,మండల వ్యవసాయ శాఖ అధికారి షాదాబ్ వీఆర్వో కృష్ణప్ప, వ్యవసాయ శాఖ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

## ఆటో బోల్తా.. ఇద్దరు మృతి...

### నలుగురికి గాయాలు

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని కొక్కంటి సమీపంలో





మంగళవా రం ఆటో బోల్తా పడి ఇద్దరు మృతి, నలుగురికి గాయాలైన ఘటన చోటుచేసు కుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చక్రాయపేట మండలం కొండప్పగారిపల్లి, ఆంజనేయ పురం, బురుజుపల్లికి చెందిన వ్యవసాయ కూలీలు అగ్రహారంపల్లిలోని టమోటా తోటకు కూలి పనికి వచ్చి తిరుగు ప్రయాణంలో కొక్కంటి సమీపంలో ఆటో బోల్తా పడింది.ఈ ఘటనలో దేవ నాథ్ (50), హేమలత (37) సంఘటనా స్థలంలోనే మృతి చెందగా నలుగురు కూలీలు గాయ పడ్డారు. గాయపడిన వారిని స్థానికులు, వందేమాతరం టీంకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకొని, వారి 108 వాహనం లోనే తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపి తెలిపారు.

## సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమం



నల్లచెరువు, మేజర్ న్యూస్: మండలం లోని ఓరు వాయి పంచాయతీ సాని వారి పల్లి గ్రామం లో డాక్టర్ అలేఖ్య గారి ఆదేశాల మేరకు ఇంటింటికి వెళ్లి సీజనల్ వ్యాధులపై అవగాహన కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది నిర్వహించారు. పరిసరాల పరిశుభ్రత తాగే నీటిని కాచి చల్లా ర్చి వడపోసి తాగా లని, సాయంత్రం పూట వేపాకు పొగ వేసుకోవడంతోపాటు, దోమ తెరలు కట్టుకొని దోమలు కుట్టకుండా జాగ్రత్త పడాలని ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో నీటి నిల్వలను గుర్తిం చి దోమ నివారణ చర్యలు చేపట్టడం జరిగింది. అలాగే నల్లచెరువు పంచా యతీ పరిధిలో రాగన్న గారి పల్లె కార్య క్రమాలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామచంద్ర రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ సూపర్వైజర్ మహబూబ్ బాషా, సూపర్వైజర్ సుధాకర్ హెల్త్ అసిస్టెంట్ ముస్తఫా, ఏఎన్ ఎంలు, ఆశా, కార్యకర్తలు, ఎం ఎల్ హెచ్ పి తస్లీమ్ భాను పాల్గొన్నారు.

## సర్వే ను పరిశీలించిన ఎంపీడీవో



కదిరి టౌన్, మేజర్ న్యూస్ : స్వామిత్వ కార్యక్రమం లో భాగంగా గౌ ఎంపీ డీఓ పొలప్ప కదిరి రూరల్ పరిది లోని చిగురుమాను తాండ గ్రామ పంచాయతీ నందు జరుగుతున్న సర్వేను తనిఖీ చేశారు. సర్వే ఎందు కు పూర్తీ చేయలేదు.. అని సదరు సిబ్బంది పై ఆగ్రహం వ్యక్తం చేయడం జరిగింది. సదరు కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శులకు, గ్రామ సర్వేయర్ లకు, ఇంజనీరింగ్ సహాయ కులకు స్వామిత్వ సర్వే త్వరిత గతిన పూర్తి చేయాలని ఆదేశించారు. సదరు సర్వే యొక్క ప్రోగ్రెస్ ప్రతి రోజు సాయంత్రం లోపల ఎంపీడీఓ కార్యాలయం కి పంపాలని తెలియజేశారు.

### సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమాన్ని

# జయప్రదం చేయండి: ఎమ్మెల్యే

**దుర్గంలోని ప్రజా వేదిక వద్దకు చేరుకున్న రాష్ట్ర మంత్రులు నారాయణ, గొట్టిపాటి రవికుమార్, రాంప్రసాద్ రెడ్డి**

**కూటమి ప్రభుత్వానికి అండగా నిలిచిన కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తాం**

**మీ ఆశీస్సులు ఎల్లప్పుడూ కూటమి ప్రభుత్వానికి ఉండాలి**

**మంత్రులు నారాయణ, గొట్టిపాటి, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**






**కళ్యాణదుర్గం, మేజర్ న్యూస్** : పట్టణంలోని ప్రజా వేదిక వద్దకు రాష్ట్ర మంత్రులు పి నారాయణ, మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబుతో కలిసి చేరుకున్నారు. అనంతరం ప్రజా వేదిక వద్ద సమావేశంలో మంత్రులు మాట్లాడుతూ కళ్యాణ్ దుర్గం నియోజకవర్గంలో పలు సమస్యలపై ముగ్గురు మంత్రులకు ఎమ్మెల్యే ఆమిలే నేని సురేంద్రబాబు వివరించారు. అనంతరం తెదేపా నాయకులతో సమావేశమై బుధవారం జరిగే సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమం జయప్రదం చేయాలని నాయకుల ఆత్మీయ సమావేశంలో మంత్రులు వ్యాఖ్యానించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ. 150 కోట్లతో ఇంటింటి కుళాయి కలెక్షన్లకి సాంక్షన్ చేస్తున్నట్టు ప్రకటించారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ 24 గంటలు కరెంటు ఉండే విధంగా ఏర్పాటు చేశామన్నారు. రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ శక్తి పేరుతో మహిళల్లో మంచి ఆదరణ కనిపిస్తోందని వ్యాఖ్యానించారు.



నియోజవర్గ వ్యాప్తంగా సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభకు బస్సులు కూడా ఎమ్మెల్యే అమీర్నేని సురేంద్రబాబు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వస్తున్నట్లు మంత్రులు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు అందరూ కలిసి కట్టుగా సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.







## సూపర్ సిక్స్ పేరుతో

# సూపర్ దగా

- బహిరంగ సభ పేరుతో సంబరాలు ఎలా జరుపుకుంటారు
- ముఖ్యమంత్రిని ప్రశ్నించిన సిపిఐ జిల్లా నాయకులు
- సూపర్ సిక్స్ మోసాలపై బహిరంగ లేక విడుదల చేసిన సిపిఐ జిల్లా సమితి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలను అడుగడుగున దగా చేసి సూపర్ సిక్స్-సూపర్ హిట్ పేరుతో అనంతపురంలో బహిరంగ సభ నిర్వహిస్తుండటం హాస్యాస్పదంగా ఉందని సిపిఐ జిల్లా సమితి విమర్శించింది. బుధవారం అనంతపురంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్- సూపర్ హిట్ పేరుతో బహిరంగ సభ నిర్వహిస్తున్న సందర్భంలో అనంతపురం జిల్లా సిపిఐ సమితి మంగళవారం బహిరంగ లేఖ విడుదల చేసింది. సిపిఐ జిల్లా కార్యదర్శి పి. నారాయణస్వామి, సహాయ కార్యదర్శులు సి. మల్లికార్జున, జె. రాజారెడ్డిలు విలేకరుల సమావేశం నిర్వహించి కూటమి ప్రభుత్వ వైఫల్యం ఎండగట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాళ్యం నారాయణస్వామి మాట్లాడుతూ గడిచిన ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మరోసారి దగా చేయడానికి బహిరంగ సభ పెడుతున్నారని ఆరోపించారు. సూపర్ సిక్స్ పేరుతో ప్రజలకు ఇచ్చిన భరోసా నీరుగారిపోయిందన్నారు. దీపం పథకం కొందరికే లబ్ధి చేకూరిందని విమర్శించారు. తల్లికి వందనం పేరుతో విద్యార్థులను, వారి తల్లిదండ్రులను దగా చేశారని కోత పెట్టి మరి లబ్ధిదారుల సంఖ్య తగ్గించి అందించారని గుర్తు చేశారు. నిబంధనల పేరుతో స్త్రీ శక్తి పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయక పోయిన కూటమి ప్రభుత్వానికి సక్సెస్ పేరుతో బహిరంగ సభ పెట్టే హక్కు లేదన్నారు. రైతులకు అన్నదాత సుఖీభవ పేరుతో స్వల్ప డబ్బులు ఇచ్చి లక్షలాది మంది రైతుల ఉసురు పోసుకున్నారని విమర్శించారు. నెల నెలా రూ.1500 రూపాయలు 18 ఏళ్ల దాటిన ప్రతి మహిళకు ఇస్తామని నమ్మబలికిన చంద్రబాబు అధికారంలోకి రాగానే మిన్నకుండిపోయిన విషయాన్ని గుర్తు చేశారు. నారా లోకేష్ యువగళం పాదయాత్ర పేరుతో ఊరురా తిరిగి ఏటా 4 లక్షల ఉద్యోగాలు, ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి కనీసం నిరుద్యోగ భృతి కూడా ఇవ్వకుండా కాలయాపన ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు . పట్టణాల్లో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్లు స్థలం ఇచ్చి రూ.4 లక్షల యూనిట్ ధరతో పక్కాఇంటి నిర్మాణం చేయిస్తామని నమ్మబలికిన కూటమి పెద్దలు ఎందుకు గృహ నిర్మాణాన్ని నీరుగార్చారని ప్రశ్నించారు. టీడ్కో ఇల్ల లబ్ధిదారులకు నేటికీ సొంతింటి కల నెరవేర్చలేకపోయిన అసమర్థ ప్రభుత్వం కూటమి నేతలకే దక్కిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలోసీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. కేశవరెడ్డి, ఎన్.శ్రీరాములు కార్యవర్గ సభ్యులు బి.రమణ, జి.సంతోష్ కుమార్, సి.రాజేష్ గౌడ్, వై.ఎల్. రామాంజనేయులు, డీ.చెన్నపయాదవ్, సీపీఐ నగర సహాయ కార్యదర్శి వి. కృష్ణుడు,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం వస్తే.. పాఠశాలలకు సెలవులు ఇవ్వడం రాజ్యాంగ విరుద్ధం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం 16 నెలల పాలనపై సూపర్ సిక్స్- సూపర్ హిట్ పేరుతో జిల్లా కేంద్రంలో ఈనెల 10న ప్రభుత్వ కార్యక్రమం కాకుండా.. రాజకీయ పార్టీల బహిరంగ సభకు సీఎం చంద్రబాబు వస్తున్న నేపథ్యంలో పాఠశాలలకు సెలవులు ఇవ్వడం.. రాజ్యాంగ విరుద్ధమని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతూరు పరమేష్ మంగళవారం ఒక ప్రకటనలో విమర్శించారు. తెలుగుదేశం పార్టీ మీటింగ్ కోసం విద్యార్థులను చదువుకు దూరం చేయడానికి ఇది ప్రత్యేక నిదర్శనం అన్నారు. గత నెల రోజుల క్రితం కూటమి ప్రభుత్వం విద్యాసంస్థల్లోకి విద్యార్థి సంఘాలు, ఇతర వ్యక్తులు ప్రవేశం లేదని రాష్ట్ర ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేసిందని, నేడు కూటమీ ప్రభుత్వం నిర్వహిస్తున్న మీటింగ్ కోసం పాఠశాల విద్యార్థుల్ని పాఠశాలకు రాకుండా చేయడం.. ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి విద్యార్థుల మీద కానీ ప్రభుత్వ విద్యాసంస్థలు కాపాడడంలో గాని ఏమాత్రం శ్రద్ధ లేదన్నారు. గత ఐదు రోజుల క్రితం రాష్ట్ర క్యాబినెట్ 10 మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడం కోసం తీసుకున్న నిర్ణయం తీసుకుందన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో స్థానిక సమస్యలతో తీవ్రమైన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా మెస్ బిల్లులు మూడు వేలు ఉంచాలని, గత ఐదు రోజులు ఎస్ఎఫ్ఐ విజయవాడలో ధర్నా కార్యక్రమం నిర్వహిస్తే అక్రమ అరెస్టు చేయడం దుర్మార్గమన్నారు. నారా లోకేష్ 77 జీవో రద్దు చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి ఇప్పటిదాకా ఆ జీవో గురించి మాట్లాడకపోవడం, ఇప్పటివరకు రూ. 6,400 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్లో ఉంచడం అనేక సమస్యలు రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటుంటే సమస్యలను గాలికి వదిలేసిందని విమర్శించారు.

## ప్రజల జీవన ప్రమాణాలను

# మెరుగుపరచడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకం

ముంబైలో జరిగిన సదస్సులో అనంత మేయర్ వసీం



**అనంతపురం, మేజర్ న్యూస్,** నగరాలు, పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పరచడంలో సాంకేతిక పరిజ్ఞానం ఎంతో కీలకంగా ఉంటుందని అనంతపురం మేయర్ వసీం సలీం నొక్కి వక్కాణించారు.

మంగళవారం ముంబైలోని జియో వరల్డ్ కన్వెన్షన్ సెంటర్లో పట్టణ జీవనాన్ని మెరుగుపరచడంలో సాంకేతిక పాత్ర అనే అంశంపై సదస్సు ను ఇన్ఫో కాం ఇండియా మరియు ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ గవర్నమెంట్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో అనంతపురం మేయర్ వసీం పాల్గొని ప్రసంగించారు. " స్మార్ట్ సిటీస్- పట్టణాల్లో జీవన ప్రమాణాలు మెరుగు" అనే అంశాల మీద ఒక ప్యానెల్ లో ఆయన వక్తగా పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్లో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి హయాంలో తీసుకొని వచ్చినటువంటి సచివాలయం వ్యవస్థ రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా అందరూ ఆంధ్రప్రదేశ్ వైపు చూసే అవకాశం వచ్చిందన్నారు. ప్రస్తుతం ఉన్నటువంటి ప్రభుత్వం కూడా సచివాలయం వ్యవస్థ ద్వారానే సేవలు అందిస్తుందని గుర్తు చేశారు. నాడు నేడు ద్వారా పాఠశాలల్లో పలు అధునాతన సౌకర్యాలను కల్పించడంతోపాటు ఎల్ఈడి ప్యానల్స్ ఏర్పాటు చేసి విద్యార్థులకు విజ్ఞానం పెంపొందించుకోవడానికి అవకాశం కల్పించారన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తేనే ప్రజలకు సేవలు సకాలంలో అందివ్వడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. అనంతపురం నగరంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చేపట్టిన కార్యక్రమాలను మేయర్ వసీం తెలియజేశారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చినటువంటి ప్రొఫెషనల్స్ అడిగిన ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన నగరాల గురించి ఆయా ప్రాంతాల ప్రతినిధులు వివరిస్తే అనంతపురం మేయర్ గా అనంతపురం నగరం గురించి తెలియజేసే అవకాశం మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గారి నాయకత్వం, అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి గారి సహకారం, అనంతపురం నగరంలోని ప్రజలు మద్దతుతో నాకు దక్కిందన్నారు. ఆయన నగరాల్లో సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించి ప్రజలకు ఏ విధంగా సేవలు అందిస్తున్నారు అనంతపురం నగరంలో కూడా కొన్నింటిని అమలు చేయడానికి ఈ సదస్సు వల్ల సరికొత్త విషయాలు తెలిసి వచ్చాయన్నారు.

## ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ పై సీఎం చంద్రబాబు సానుకూల ప్రకటన చేయాలి

- జిల్లా దళిత సంఘాల డిమాండ్

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఎస్సీ, ఎస్టీ పేద ప్రజలలో పేదరికం దూరం చేసి.. వెలుగులు నింపిన ఆర్డిటి సంస్థకు విదేశీ నిధులు రాకుండా ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ నిలుపుదలపై.. కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబు ఆర్డిటి సేవలు యధావిధిగా కొనసాగేలా జిల్లా పర్యటనలో సానుకూల ప్రకటన చేయాలని జిల్లా దళిత సంఘాల నాయకులు మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ చేయాలని అనంతపురం జిల్లా ఎంపీలు ,ఎమ్మెల్యేలు కూడా కేంద్ర ప్రభుత్వ పెద్దలకు తెలియజేసిన స్పందన కనపడడం లేదన్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కూడా ఎస్సీ ఎస్టీలే కాకుండా బీసీ మైనార్టీలు ఇతర నిరుపేద వర్గాలు నిరసన కార్యక్రమాలు తెలియజేసినా కేంద్ర ప్రభుత్వంలో చలనం లేదన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ఇతర నిరుపేద వర్గాల అఖిలపక్ష కమిటీ పొలికేకగా ఏర్పడి రేపు 15వ తేదీ పదివేల మందితో భారీ ర్యాలీ నిర్వహించడమే కాకుండా ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ జరగకపోతే ఉమ్మడి అనంతపురం జిల్లా బంద్ నిర్వహిస్తామన్నారు.అప్పటికి రెన్యువల్ చేయకపోతే చలో ఢిల్లీ కార్యక్రమానికి కూడా పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ ప్రకటన తెలిపిన వారిలో బిసిఆర్ దాస్, అక్కులప్ప, సాకే హరి, నేరమెట్ల ఎల్లన్న, దాసుగానపల్లి కుల్లాయప్ప, సూరి, రామాంజి, మాల శీన, ఎరుకుల ఉమామహేశ్వరి, బుడగ జంగాల అంజి, తాడమర్రి నాగరాజు, లాయర్ శివ , తిమ్మాపురం ఉదయ్, వీడియో శివ, సాకే చిరంజీవి, తాడిపత్రి ఆది, పెద్దిరాజు, తరిమెల రామాంజి, బీసీ నాయకులు ఆది, నాగమ్మ శాంతి, దొడ్డప్ప, చంద్రబాబు నాయుడు కొట్టాల నాగరాజు, వన్నూరు స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు గ్రహీతకు సన్మానం



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కలెక్టర్ నుంచి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డును అందుకున్న నగరంలోని 15వ వార్డు నగరపాలక ఉన్నత పాఠశాల, పాఠశాల సహాయకుడిగా పనిచేస్తున్న కె. అశోక్ నాయక్ ను జిల్లా గిరిజన ఉపాధ్యాయ సంఘం ప్రధాన కార్యదర్శి రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ నాయక్ కు శాలువా కప్పి... పూల మాలలు వేసి సన్మానించారు. అనంతరం రవీంద్ర నాయక్ మాట్లాడుతూ ఉపాధ్యాయుడు అశోక్ నాయక్ విద్యార్థులకు మెరుగైన బోధన అందించడంతోనే.. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ప్రభుత్వం ఎంపిక చేసిందని కొనియాడారు. భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నత అవార్డులు అందుకోవాలని ఆకాంక్షించారు.పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభివృద్ధికి అశోక్ నాయక్ విశేష కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పూర్ణమ్మ , సరళ , పిఎస్ హెచ్ఎం ముత్యాలప్ప , కాంతి రాజు, అరుణ , మంజుల బాయ్ , అర్చన, మహేశ్వరి నాగభూషణం, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభను విజయవంతం చేయండి

క్లస్టర్ ఇంచార్జ్ కాలవ సన్నన్న



**గుమ్మగట్ట, మేజర్ న్యూస్** రాయదుర్గం నియోజకవర్గం శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు ఆదేశాల మేరకు సూపర్ సిక్స్ సూపర్ హిట్ లో భాగంగా ఈ నెల 10వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనను విజయవంతంచేయాలని మండల క్లస్టర్ ఇంచార్జి కాలవ సన్నన్న పిలుపునిచ్చారు.


ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాటకు కట్టుబడి సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడు అని అన్నారు. అనంతపురంలో పదో తారీకు జరిగే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సభకు డిప్యూటీ సీఎం కొణిదెల పవన్ కళ్యాణ్, ఐటిఐ మంత్రి నారా లోకేష్ , హిందూపురం ఎమ్మెల్యే సినీ నటుడు నందమూరి బాలకృష్ణ, హాజరై ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై ప్రజలకు వివరించనున్నట్లు ఆయన తెలిపారు. మండలంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు పెద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

### ముఖ్యమంత్రి వర్యా ఎస్సీ నియోజకవర్గం

# అభివృద్ధికి నిధులు కేటాయించండి.!

**శింగనమల నియోజకవర్గంను పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దండి...!**

**ప్రభుత్వం సెంటిమెంట్ నియోజకవర్గంను అభివృద్ధిచేయండి...!**







**శింగనమల,మేజర్ న్యూస్** :అనంతపురం జిల్లాలో ఏకైక ఎస్సీ నియోజకవర్గం శింగనమల నియోజక వర్గం.ఈ నియోజకవర్గం అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వం ప్రత్యేకంగా నిధులు కేటాయించాలి.నిధులు కేటా యించేలా రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు చర్యలు తీసుకోవాలని నియోజకవర్గ ప్రజలు వేడుకుంటున్నారు. ప్రభుత్వాలు ఎన్ని మారినా పాలకులు ఎంతమంది మారినా నియోజకవర్గ అభివృద్ధి మాత్రం నోచుకోవడం లేదు. ప్రస్తుతం విద్యావంతురాలు మాస్ కమ్యూనికేషన్ జర్నలిజం డిప్లమాలో అనుభవజ్ఞురాలు శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ అయినా శింగనమల నియోజకవర్గంను అభివృద్ధి పథంలో నడిపిస్తుందని నియోజకవర్గం ప్రజలు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. ఆ ఆశలకు తగ్గట్లు ప్రభుత్వం నిధులు కేటాయిస్తే తప్పకుండా నియోజకవర్గంను ఎమ్మెల్యే శ్రావణి శ్రీ అభివృద్ధి చేసి తీరుతుందని ప్రజలు తమ మనసులోని మాటను తెలియజేస్తు న్నారు. నియోజవర్గంలో రైతులు ఎక్కువగా బత్తాయి,అరటి, వేరుశనగ, శనగ,పత్తి,టమోటా, డ్రాగన్ ఫ్రూట్స్ వంటి పంటలు సాగు చేస్తున్నారు.నియోజకవర్గంలోని అరటి,చీనీ పంటకు ఇతర రాష్ట్రాలలో మంచి గిరాకీ వుంది.హార్టికల్చర్ హబ్ గా ప్రకటించడంతో పాటు పండ్ల తోటలను ప్రోత్సహించి వాటికి మార్కెట్ సదుపాయం కల్పించడంతో పాటు ఏడాది పాటు కూడా గిట్టుబాటు ధర అందించాలి. ముఖ్యంగా నియోజకవర్గంలోని రైతులకు సాగునీరు అందిస్తే బంగారు పంటలు పండిస్తారు.శింగనమల నియోజకవర్గంలోని చెరువులకు,కుంటలకు హెచ్ ఎల్సీ నీటితో ప్రతి ఏడాది నింపేలా చర్యలు చేపట్టాలి.వ్యవసాయ కూలీలు ఎక్కువ శాతం మంది ఉన్నారు. వారు పనుల కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళుతూ ఉంటారు. వలసలు నివారించాలంటే ఏద్దైనా పరిశ్రమలు నెలకొల్పితే ఉపాధి కల్పించవచ్చు. వ్యవసాయం గిట్టుబాటు కాక ఉపాధి లేకపోవడం వలన చాలామంది రైతన్నలు కూడా నగరాలలో హమాలీలుగా పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు.వందలాది మంది చదువుకున్న యువత ఇక్కడ పనులు లేకపోవడంతో అనంతపురం, బెంగళూరు, హైదరాబాదు చెన్నై తదితర ప్రాంతాలకు ఉద్యోగరీత్యా వలసలు వెళు తున్నారు.అలాంటి వారి కోసం ఏద్దైనా ఫ్యాక్టరీలు నెలకొల్పితే వారికి ఇక్కడే జీవనోపాధి కల్పించినట్లు అవుతుంది.అయితే నియోజకవర్గంలో పట్టుమని పదిమందికి ఉపాధి చూపించే ఏ ఒక్క ఫ్యాక్టరీ కానీ పరిశ్రమలు కానీ ఏ ప్రభుత్వం కూడా తీసుకొచ్చిన దాఖలాలు లేవు.ముఖ్యంగా పేరుకు మాత్రమే ఏస్సీ నియోజకవర్గం కానీ కనీసం ఎస్సీలకు ఉపాధి కల్పించే తోళ్ల పరిశ్రమలు కానీ చెప్పుల ఫ్యాక్టరీలు కానీ కనీసం ఎస్సీలకు ఉపాధి చూపే ఏఒక్క పరిశ్రమ కూడా లేదు. కనీసం శింగనమల మండలంలోని రాచేపల్లి వద్ద ఉన్న చెప్పుల ఫ్యాక్టరీకి నిధులు కేటాయించి ఫ్యాక్టరినీ పునః ప్రారంభిస్తే వందలాది మంది యువతకు ఉపాధి కల్పించవచ్చును.అదేవిధంగా శింగనమల నియోజకవర్గంలో చరిత్ర కలిగిన అతి పురాతనమైన దేవాలయాలు,చెరువులు వున్నాయి.వాటిని పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దితే కొంతమందికైనా ఉపాధి కలుగుతుంది.నియోజవర్గం ఎంతో పేరు ప్రఖ్యాతలున్న శ్రీ ఋష్యశృంగ మహాముని స్వామి తపస్సు చేసిన ప్రదేశంతో పాటు శ్రీ గంప మల్లయ్య స్వామి,శ్రీ ఆత్మా రామాలయం, వెలసిన ప్రదేశం,శక్తివంతమైన శివపురం పెద్దమ్మ తల్లి,మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్న శ్రీ గూగూడు కుళాయి స్వామి,ఆంజనేయ స్వామి దేవాలయాలు, కోటంక సుబ్రహ్మణ్యం స్వామి, దేవరకొండ ఇలాంటి ఎన్నో పురాతనమైన దేవాలయాలు ఉన్నాయి. వాటిని పర్యాటక కేంద్రంగా మారిస్తే నియోజకవర్గం కూడా అభివృద్ధి చెందే అవకాశాలు ఉన్నాయి.నియోజకవర్గ అభివృద్ధికి నిధులు కేటాయించాలని నియోజకవర్గ ప్రజలు వేడుకుంటున్నారు.

## అన్నదాత పోరుకు భారీగా తరలివెళ్లిన వైఎస్సార్సీపీ శ్రేణులు

**రాయదుర్గం, మేజర్ న్యూస్:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రెవెన్యూ డివిజన్ స్థాయిలో నిర్వహించే "అన్నదాత పోరు"కు పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి ఆధ్వర్యంలో రాయదుర్గం నియోజకవర్గంలోని ఐదు మండలాల నుండి వైఎస్సార్సీపీ శ్రేణులు మంగళవారం కళ్యాణదుర్గం కు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి తన నివాసం వద్ద మాట్లాడుతూ ఎన్నో అబద్దాలతో అధికారంలోకి వచ్చిన టీడీపీ కూటమి గత 15 నెలల పాలనలో రైతులను అన్ని విధాలుగా నష్టాల పాలు చేసిందని ఆరోపించారు. రైతు భరోసా ఎగ్గొట్టడంతో పాటు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు ఇవ్వకపోవడం, పంటలకు గిట్టుబాటు ధర కల్పించకుండా అన్ని విధాల రైతులను వంచించిందని దుయ్యబట్టారు. అన్నం పెట్టే రైతన్నను ఎరువుల కోసం అడుక్కునే స్థితికి తెచ్చిందని ఆగ్రహించారు. రైతే దేశానికి వెన్నెముక అంటూనే కేంద్రంలో బీజేపీ, రాష్ట్రంలో టీడీపీ కూటమి ప్రభుత్వం ఆ రైతుల వెన్ను విరుస్తోందని ధ్వజమెత్తారు. ఇలా అయితే భవిష్యత్తులో రైతులు వ్యవసాయం ఎలా చేస్తారని, వారు వ్యవసాయం చేయకుండా, పంటలు పండించకుండా ఉంటే ప్రజలకు ఆహార కొరత ఎలా తీరుస్తారని ప్రశ్నించారు. ఏ దేశం అయినా, రాష్ట్రం అయినా రైతు ఆనందంగా ఉండి, ఆర్థికంగా బలపడి , సంతోషంగా పంటలు పండిస్తేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని గుర్తు చేశారు. రైతులను వంచించాలని చూస్తే ప్రతిపక్ష పార్టీ అయిన వైఎస్సార్సీపీ చూస్తూ ఊరుకోదని, వారికి అండగా నిలిచి పోరాటం చేస్తుందన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలో రైతులకు తొలి ప్రాధాన్యత ఉండేదన్నారు. విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు సరాఫరాలోను, పండిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించడంలోను వైఎస్ జగన్ ప్రభుత్వం ఏనాడు రైతులను ఇబ్బందులకు గురిచేయలేదన్నారు. చంద్రబాబుకు మాత్రం రైతులంటే చులకన అని, వ్యవసాయం దండగ అని మాట్లాడి, రైతులను హేళన చేసిన రైతు ద్రోహి చంద్రబాబు అని దెప్పి పొడిచారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన వాగ్దానాలు పూర్తి స్థాయిలో అమలు చేయకపోయినా, ఏదో చేశాం... రాష్ట్రం వెలిగిపోతోంది అనే భ్రమ కల్పించడానికి సూపర్ హిట్ అంటూ సభలు పెట్టుకోవడాన్ని ప్రజలెవరూ హర్షించడం లేదన్నారు. చంద్రబాబు నేతృత్వంలో జిల్లాలో బుధవారం నిర్వహించేది సూపర్ సిక్స్ సూపర్ హిట్ కాదని, అదంతా సూపర్ ఫ్లాప్ సూపర్ చీట్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీలోని ముఖ్య నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నేతలు, సీనియర్ నాయకులు, మండల కన్వీనర్లు, జడ్పీటీసీలు, ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు కార్యకర్తలు, అన్నదాతలు పాల్గొన్నారు.



## ఆర్డిటిని కాపాడుకుందాం...

**ఎఫ్.సి ఆర్.ఏ ని సాధించుకుందాం...**

**- మహా ధర్నాకు తరలిరావాలని ప్రజా సంఘాల పిలుపు**



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ఆర్డిటిని కాపాడుకుందాం ఎఫ్ సి ఆర్ ఏ ని సాధించుకుందామని ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజా సంఘాలు పిలుపునిచ్చాయి. ఇందులో భాగంగా ఎస్సీ ఎస్టీ ప్రజా సమైక్య ఆధ్వర్యంలో తాడిపత్రి పట్టణంలో రాష్ట్ర అధికార ప్రతినిధి శ్రీనాథ్ బాబు కరపత్రాలు విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్డిటిని కాపాడుకుందాం, ఎఫ్.సి.ఆర్.ఎన్ సాధించుకుందాం అనే నినాదంతో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పేదలకు ఎంతో ఉపయోగపడుతున్న ఆర్డిటిని కేంద్ర ప్రభుత్వం ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ ఆపివేసింది. దీంతో ఆర్డిటి సంస్థ పేద ప్రజలకు అందించే సేవలు పూర్తిగా నిలిచిపోవడం చాలా బాధాకరము అని అన్నారు. ఆర్డిటి సేవలు కొనసాగింపు కోసం, ఎఫ్ సి ఆర్ ఏ పునరుద్ధరణ చేయాలని వేల గొంతులు కలిసి గళం ఎత్తడానికి ప్రతి గ్రామం నుండి దళితులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీరయ్య, అడివిన్న, గురు, సోమన్న, రాజు, మహిళలు పాల్గొన్నారు.

## జిల్లాకు ముఖ్యమంత్రి వస్తే విద్యాసంస్థలకు సెలవులు ఇస్తారా?

**- నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి హామీ ఇంకెప్పుడు నెరవేరుస్తారు?**

**- హామీలను నెరవేర్చకనే సూపర్ హిట్ విజయోత్సవ సభ ఎలా నిర్వహిస్తారు?**

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి విమర్శ**



**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం 16 నెలల పాలనపై సూపర్ సిక్స్ సూపర్ హిట్ పేరుతో అనంతపురం జిల్లా కేంద్రంలో ఈ నెల 10న విజయోత్సవ సందర్భంగా జిల్లాలో విద్యాసంస్థలకు సెలవులు ప్రకటించడాన్ని ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయి స్వామి మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. సూపర్ సిక్స్ పథకంలో ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు తూతు మంత్రంగా అమలు చేసి.. రాష్ట్రాన్ని బ్రహ్మాండంగా అభివృద్ధి చేశాం... పరిపాలన అందించాము... సూపర్ సిక్స్ హామీలు నెరవేర్చమని గొప్పలు చెప్పుకోవడానికి సభ నిర్వహించడం హాస్యాస్పదం అన్నారు.ఈ సమావేశానికి పెద్ద ఎత్తున డబ్బులు వినియోగిస్తూ మొత్తం ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా ఎన్నికల ముందు కూటమి నేతలు తల్లికి వందనం కింద విద్యార్థులందరికీ రూ.15 వేలు వారి తల్లుల ఖాతాల్లోకి జమ చేస్తామని చెప్పి.. అధికారంలోకి వస్తేనే రూ.13వేలు మాత్రమే జమ చేసి మాట తప్పారని విమర్శించారు. నిరుద్యోగులకు రూ. 3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి.. ఇంతవరకు ఎవరికిచ్చారని ప్రశ్నించారు..18 ఏళ్ల నుంచి 51 సంవత్సరాల వరకు ఉన్న మహిళలకు నెలకు రూ. 1500 రూపాయలు రాష్ట్రంలో ఏ మహిళకు అందించారని ప్రశ్నించారు. విద్యార్థులకు ఎన్నికలలో ఇచ్చిన హామీలలో భాగంగా పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెం 77 రద్దు చేస్తామని, ఫీజు రియంబర్స్మెంట్ పథకం రూ. 6400 కోట్లు విడుదల చేస్తామని, ఇంటర్ పూర్తిచేసుకుని నాలుగు ఐదు నెలల గడుస్తున్నా నేటికీ డిగ్రీ అడ్మిషన్లు ప్రారంభించకపోవడంతో రాబోయే కాలంలో డిగ్రీ విద్యాసంస్థలు మూసివేసి ప్రైవేట్ పరం చేసే దానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని మండిపడ్డారు. విద్యార్థులకు నిరుద్యోగులకు ఎన్నికలలో ఇచ్చినటువంటి హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. పార్టీ విజయవత్సవ సభకు జిల్లాకు ముఖ్యమంత్రి వస్తే జిల్లాలో ఉన్న జనాల సమీకరణ కోసం విద్యాసంస్థల బస్సులను ఉపయోగించుకొని.. విద్యార్థులకు రేపటి రోజున సెలవు ప్రకటించడం దేనికి సంకేతం అని తెలిపారు.విద్యాసంస్థలలోకి విద్యార్థి సంఘాల అనుమతి నిషేధాన్ని తీసుకువచ్చిన ఉత్తర్వులను ప్రతిక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని కుళాయి స్వామి హెచ్చరించారు.

## అంబేద్కర్ విగ్రహానికి నాయి బ్రాహ్మణుల వినతి



**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి కదిరి పట్టణ నాయి బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు వినతి పత్రం అందజే శారు. నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలోని నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలం, కుసుమూ రులో నాయి బ్రాహ్మణ కుటుంబాలపై జరిగిన దాడిని వారు తీవ్రంగా ఖండించారు. నాయి బ్రాహ్మణుల ఇళ్లలోకి వచ్చి మహిళలను పిల్లలను చూడకుండా పొలం పేరుతో దూషించి దాడి చేయడం జరిగిందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే విచారణ చేసి గాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు టి.రమణ, మంగలి మహాసభ రాష్ట్ర కో కన్వీనర్ హరి ప్రసాద్, ఉపాధ్యక్షులు ఇల్లూరి కృష్ణ, శ్రీరాములు, శివగంగ ప్రసాద్, కృష్ణ, రామాంజనేయులు, శివకుమార్, గిరి, జగదీష్, అంజి తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ భూమానంద ఆశ్రమంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు.

**మడకశిర మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణ పరిధిలోని పెనుగొండ ప్రధాన రహదారి వద్ద ఉన్న శ్రీ భూమా నంద ఆశ్రమంలో మంగళవారం ఆశ్రమ వ్యవస్థాపకులు ప్రముఖ వాస్తు పండిట్ ధనుంజయ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా పౌర్ణమి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలో ప్రత్యేక భజనలు నిర్వహించి అక్కడికి వచ్చిన భజన భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం భక్తాదులకు మహిళలకు చీరలను పురుషులకు పంచలను ధనుంజయ స్వామి అందజేశారు. ఈ కార్యక్రమం లో స్వామీజీ శిష్య బృందం భజన భక్తాదులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిపిఐ మండల కమిటీ ఎన్నిక



**కదిరి, మేజర్ న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఎన్పీ కుంట మండలసమితి సమావేశం సీనియర్ నాయకులు సూర్య నారాయణ రెడ్డి అధ్యక్షతన నిర్వ హించారు. సమావేశా నికి ముఖ్య అతిథు లుగా సిపిఐ జిల్లా కార్యదర్శి యం. వేమయ్య యాదవ్ హాజరై ..ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ విద్యుత్ మోటార్లకు, స్మార్ట్ మీటర్లు బిగించే పక్రియను తక్షణం రద్దు చేసుకొని జాతయ ప్రాజెక్టుగా ప్రకటించిన పోల వరంతో పాటు రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టుల పూర్తికి అవసరమైన నిధులు విడుదల చేయా లన్నారు. ఎన్నికల వాగ్దానం గా ప్రకటిం చిన ప్రతి రైతుకు రూ. 20వేలు సాగుసాయం తక్షణం విడుదల చేయాలన్నారు.రైతు రుణ విమోచన చట్టం తెచ్చి,రైతుల రుణా లన్నింటిని ఓకే పర్యా యం మాఫీ చేయాలని, పాడి రైతులకు మద్దతు ధర కల్పించాలన్నారు.కౌలు రైతుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యే క చట్టం తెచ్చి,2013 భూ సేకరణ చట్టంలో రైతు వ్యతిరేక అంశా లను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామ న్నారు.నకిలీవిత్తనాలు, ఎరువులు, పురు గు మందులు అమ్మే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులతో ప్రత్యక్ష ఆందోళన కార్యక్రమాలు చేపడ తామని హెచ్చరిం చా రు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల కార్య దర్శిగా రాజారెడ్డి, సహాయ కార్యదర్శిగా గంగులప్ప, కౌన్సిల్ సభ్యులుగా 11 మందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి నళ్ళజోడు పవన్, సహాయ కార్యదర్శి అసన్ ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి మధు నాయక్, రమణ, శ్రీరాములు నాయుడు, మనోహర్ నాయకులు రమణ, శంకరప్ప, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా పంపిణీ



**తలుపుల, మేజర్ న్యూస్ :** మండలం లోని పెద్దన్న వారిపల్లి రైతు సేవా కేంద్రం నందు తహ సిల్దార్, మండల వ్యవ సాయ అధికారి ఆధ్వర్యంలో యూరి యా పంపిణీ చేయడం జరిగింది. ఇందులో భాగంగా మంగళ వారం రైతు సేవా కేంద్రంలో నిన్నటి రోజున 280 బస్తాలు యూరియా రావడం జరిగింది. కలెక్టర్ ఆదేశాల మేరకు టోకన్ పద్ధతిలో రైతు లకు అంద జేయడం జరిగింది. ఒక రైతుకు ఒక యూరియా బస్తా చొప్పున 280 మందికి 280 బస్తాలు యూరి యా పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ రెడ్డి శేఖర్, మండల వ్యవసాయ అధికారి నాగ మధుసూదన్, ఏఈఓ రాఘవేంద్ర నాయక్ ,రైతు సోదరులు పాల్గొనడం జరిగింది.

### దైవ సేవకులు పరిశుద్ధాత్మతో

# శక్తిమంతులై ఉండాలి

### 63వ జిల్లా పాస్టర్ల వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ప్రసంగీకులు



**అనంతపురము రూలర్ మేజర్ న్యూస్ :** సర్వశక్తుడైన దేవుని కాపరిలుగా ఉన్న ఎడల మనలను తన శక్తితో నింపుతాడని, అందరూ పరిశుద్ధాత్మ లో శక్తిమంతులై ఉండాలని ముఖ్య ప్రసంగీకులు కర్ణాట రాష్ట్రం బెల్గాంకు చెందిన రెవ. సంతోష్ బోధించారు. మంగళవారం అనంతపురము రూరల్ మండలం రాచానుపల్లి గ్రామంలోని యేసు కృపమందిరంలో జిల్లా పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 63 వ సర్వసభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక యేసు కృపా మందిరం సంఘ కాపరి పాస్టర్ నవీన్ కుమార్ ఆరాధన జరిగించారు. ముఖ్య ప్రసంగికులు రెవ. సంతోష్ ప్రసంగిస్తూ దైవ సేవకులు అందరూ ఆత్మలో బలము పొందుకొని దేవుని కొరకు సాక్షిగా జీవించాలన్నారు. అట్టి ఆధ్యాత్మిక జీవితము ఉపవాస ప్రార్ధన ద్వారానే కలుగునని ప్రతి సంఘ కాపరి దేవుడు వారికిచ్చిన పరిచర్య కాపాడబడుటకు, విస్తరింపబడుటకు బలవంతుడైన సాతానును బంధించుటకు బలవంతులు కావాలని సూచించారు. బ్రదర్ ఎం క్రాంతి కుమార్ వాక్య సందేశమును తర్జుమా చేశారు. అధ్యక్షులుగా పాస్టర్ రెడ్డి వారి నెహెమ్యా నాగరాజు , వైస్ ప్రెసిడెంట్ పాస్టర్.పీ మార్కు, సెక్రటరీ పాస్టర్. జి ఆర్ ఆనంద్, జాయింట్ సెక్రెటరీ పాస్టర్. వి. మనష్షే, ట్రెజరర్ పాస్టర్. కె. జీవన్ బాబు, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ పాస్టర్. జహంగీర్ జాషువా ,పాస్టర్. విజయ్ సింహ పాల్గొన్నారు.గౌరవ అధ్యక్షులు రెవ. బందెల రాజు, ఏవో బైబిల్ మిషన్ శు భాకాంక్షలు తెలియజేశారు. అసోసియేషన్ విచ్చేసిన అతిథులను మూమెంటో, శాలువాతో సత్కరించారు. సభ్యులందరూ ప్రేమ విందులో పాల్గొన్నారు.





## హెచ్ఐవి / ఎయిడ్స్ పై అవగాహన కోసం మారథాన్ రెడ్ రన్ నిర్వహణ

**హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ :** హిందూపురంలో హెచ్.ఐ.వి / ఎయిడ్స్ పై అవగాహన కల్పించేందుకు ఉద్దేశించిన 5 కిలో మీటర్ల మారథాన్ రెడ్ రన్ కార్యక్రమాన్ని హిందూపురం మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ చైర్ పర్సన్ డిఇ రమేష్ కుమార్, పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. మారథాన్ 5కె రన్ అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో చైర్మన్ రమేష్ కుమార్ మాట్లాడుతూ కాలేజి యువతలో హెచ్.ఐ.వి. సుఖవ్యాధులు, కౌమార ఆరోగ్యం, డ్రగ్స్ పట్ల అవగాహన కల్పించేందుకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖలోని ఎయిడ్స్ నియంత్రణ విభాగం ఈ మారథాన్ కార్యక్రమాన్ని నిర్వహించిందని యువత హెచ్.ఐ.వి. పట్ల అవగాహనతో మెలగాలని, ఆరోగ్యకరమైన అలవాట్లతో జీవించాలని, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని సూచించారు. యువతే దేశానికి వెన్నెముక లాంటివారని, యువత క్రమశిక్షణ కలిగి ఉండి, సామాజిక బాధ్యతతో మెలగాలని కోరారు. హెచ్.ఐ.వి. సంక్రమించే మార్గాల పట్ల అవగాహన కలిగి ఉండి, యువత హెచ్.ఐ.వి. నియంత్రణకు పాటుపడాలని తెలిపారు. విజేతులగా నిలిచిన పురుషుల విభాగంలో ఎస్ డి జి ఎస్ డిగ్రీ కళాశాలలో బికాం రెండవ సంవత్సరం చదువుతున్న జి శ్రీనివాస బాబు మొదటి స్థానం, మంగళకర డిగ్రీ కళాశాల, పుట్టపర్తిలో బి.కాం. రెండవ సంవత్సరం చదువుతున్న కె. జయచంద్ర రెండవ స్థానంలో నిలచారు. మహిళా విభాగంలో ఎన్ ఎస్ పి ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో బి.కాం కంప్యూటర్స్ మూడవ సంవత్సరం చదువుతున్న బి. రాధిక మొదటి స్థానం, అదే కళాశాలలో బి.కాం కంప్యూటర్స్ రెండవ సంవత్సరం చదువుతున్న యు. పల్లవి రెండవ స్థానం సాధించారు. అనంతరం వారికి ?ప్రశంసా పత్రాలను ప్రధానం చేశారు. మారథాన్ విజేతలైన విద్యార్థులకు ప్రథమ బహుమతి 10,000 రూపాయలు, ద్వితీయ బహుమతి 7,000 రూపాయల చొప్పున విజేతలు రాష్ట్ర స్థాయి పోటీలలో పాల్గొని తిరిగి వచ్చిన తరువాత అందచేయటం జరుగుతుందని తెలిపారు. త్వరలో రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు వీరిని ప్రభుత్వ ఖర్చులతో పంపడం జరుగుతుందని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ వెంకటరత్నం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, జిల్లా లెప్రసి, ఎయిడ్స్ మరియు క్షయ నియంత్రణ అధికారి డాక్టర్ సునీల్, జిల్లా స్పోర్ట్స్ డెవలప్ మెంట్ అధికారి ఉదయ భాస్కర్, స్పోర్ట్స్ అకాడమీ ఫిజికల్ ఎడ్యుకేషన్ జిల్లా సెక్రటరీ రామకృష్ణ, మదర్ థెరీసా మున్సిపల్ హైస్కూల్ పి ఈ టి లోకనాథ్, ఎయిడ్స్ నియంత్రణ విభాగం సూపర్వైజర్ జి.వి.రమణ, చైతన్య స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు గంగిరెడ్డి, యన్ ఎస్ పి ఆర్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి, క్లస్టర్ ప్రివెన్షన్ ఆఫీసర్ రమణ, చైతన్య సంస్థ ప్రాజెక్టు మేనేజరు తిప్పే స్వామి, నవీన్ జిల్లాలోని ప్రాజెక్టు మేనేజర్లు అశ్వర్థ నారాయణ, ఆంజనేయులు, నవీన్, సిబ్బంది, చైల్డ్ ఫండ్ ఇండియా డి ఆర్ పి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## యూరియా వినియోగంపై రైతులకు అవగాహన

**కదిరి, మేజర్ న్యూస్ :** నంబులపూలకుంట మండలంలోని పి. కొత్తపల్లి, గౌకనపల్లి గ్రామాల్లో యూరియా అవుట్ రీచ్ (యూరియా వాడకంపై అవగాహన) సదస్సులు మండల కన్వీనర్, సింగిల్ విండో ప్రెసిడెంట్ చంద్రశేఖర్ నాయుడు ఆధ్వర్యంలో నిర్వ హించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి మాట్లా డుతూ యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే యూరియాని వివిధ పంటలలో ఆయా దశలను బట్టి ఎంత మోతాదులో వాడాలనో క్లుప్తంగా వివరించారు. అలాగే అన్ని రకాల పంటల లో పై పాటు ఎరువు గా నానో యూరియాని 500 ఎంఎల్ , ఎకరా నికి ఏదైనా పురుగు మందు తో కలిపి పిచికారి చేసుకోవ చ్చని తెలియజేశారు. ఇకపై దుక్కిలో వేసే యూరియా కాకుండా పై పాటుగా వెదజల్లే యూరియా వాడకాన్ని తగ్గించి నానో యూరి యాను పిచికారి చేసుకోవడం వలన మొక్కకు సరైన మోతాదులో నత్రజని అంది సమర్థవం తమైన పెరుగుదలకు దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సభలో ఉన్న రైతులం దరినీ విచారించి ఏయే మేర ఎరువులు అవస రమో అడిగి తెలుసు కున్నారు. రెండు గ్రామాల్లో కలిపి 25.2 మెట్రిక్ టన్నుల యూరియాను పంపిణీ చేయడం జరిగింది. ఇప్పటి వరకు మొత్తం అన్ని రైతు సేవా కేంద్రాల్లో కలిపి 100 మెట్రిక్ టన్నుల యూరియాను సరఫరా చేసామని తెలిపారు. అలాగే ఇకముందు కూడా రైతుల అవసరం మేరకు 100 మెట్రిక్ టన్నుల యూరియా 100 మెట్రిక్ టన్నుల కాంప్లెక్స్ లు అందు బాటులో ఉంచు తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ సూపర్ సిక్స్ లో భాగంగా రైతులందరికీ మొదటి విడత అన్నదాత సుఖీభవను గౌరవ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అందించారని కొనియాడారు. గౌరవ సర్పంచ్ శ్రీరాములు నాయుడు మాట్లా డుతూ రైతులందరూ తప్పనిసరిగా ఈ పంట నమోదు ఈనెల 25 తేదీ లోపు నమోదు చేయించు కోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చివరిగా సింగిల్ విండో ప్రెసిడెంట్ గా ఎన్నికైన చంద్రశేఖర్ నాయుడు ని మండల వ్యవసా య శాఖ తరపున లోకేశ్వర్ రెడ్డి ఘనంగా సన్మానించారు. తదుపరి ఆ గ్రామ సర్పంచ్, వంకమద్ది మాజీసర్పంచ్ నరసిం హులు ఆయనను ఘనంగా సన్మానిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ, సచి వాలయం సిబ్బందితో పాటు గ్రామ రైతులు పాల్గొన్నారు.






















## రైతులకు యూరియా కొరత

### ప్రభుత్వం వెంటనే సరఫరా చేయాలి

కనేకల్లు, మేజర్ న్యూస్ : కనేకల్ మండల వ్యాప్తంగా యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వెంటనే యూరియా సమస్య ప్రభుత్వం తీర్చాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా ప్రచార కార్యదర్శి నాగరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన కోరమండల్ దగ్గర రైతులకు ఏరియా పంపిణీ చేసిన దృశ్యాన్ని పరిశీలించారు ఆయన మాట్లాడుతూ ప్రభుత్వము అధికారులు వెంటనే స్పందించి రైతులకు వెంటనే యూరియా కనీసం మూడు బస్తాలైన ఇవ్వాలని తెలిపారు. యూరియా కోసం రైతులు ఉదయాన్నే బ్యాంకుల వద్ద తమ పాత పుస్తకాలను వరుసలో పెట్టి ఎండలో నిలబడ్డ దుస్థితి ఈనాడు రైతులకు కలిగిందన్నారు. అధికారులు రైతులకు యూరియా ఎంత కావాలో ముందుగానే నివేదిక ఇవ్వడంలో విఫలం చెందారన్నారు. ఆ విఫలం వలన ఏరియా కొరత మండలంలో ఏర్పడిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సమర, తాలూకా అధ్యక్షుడు లాల్ ప్రసాద్, లక్ష్మీనారాయణ, టిసి మారెన్న, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి, రాష్ట్ర అధ్యక్షులను కలిసిన శ్రీనివాస్ నాయక్ నాయకులు



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : నేడు అనంతపురం నగరంలో జరగనున్న సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ కార్యక్రమానికి ముందుగా అనంతపురం జిల్లాకు విచ్చేసిన వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు. టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు లను మంగళవారం బిజెపి ఆర్గానిక్ సెల్ కన్వీనర్ శరత్ కుమార్ రెడ్డి వయోజన విద్య సంఘం కార్యదర్శి కే సుధాకర్ గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్ తదితరులు కలిసి పుష్ప గుచ్చాలు అందజేసి శాలువాతో సత్కరించి స్వాగతించారు.


## చీడపీడల నివారణపై రైతులకు అవగాహన

### మోపిడి గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం




ఉరవకొండ, మేజర్ న్యూస్ : ఖరీఫ్ లో భాగంగా సాగుచేసిన వేరుశెనగ, వరి, మొక్కజొన్న పంటల్లో వచ్చే చీడపీడల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై రైతులకు కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త చెన్న రాయుడు, ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్ అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. మండలంలోని మోపిడి గ్రామంలో మంగళవారం ఏవో రామకృష్ణుడు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించగా ఏడిఏ ఎస్ సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు చీడపీడల నివారణపై రైతులకు అవగాహన కల్పించారు. వరిలో వచ్చే కాండం తొలుచు పురుగు నివారణకు కార్ టాప్ హైడ్రేడ్ 4జి గుళికలను ఎకరాకు 8 కేజీల చొప్పున చల్లాలని సూచించారు. దోమ పోటు నివారణకు మీటరుకు ఒకటి చొప్పున కాలిబాటలు తీస్తే మేలన్నారు. వరి పంట 10రోజుల కాలవ్యవధిలో ఉందని, జింక్ లోపల నివారణకు ఎకరాకు 10 కేజీల చొప్పున భూమిలో చల్లాలన్నారు. వేరుశనగ 30 రోజుల నుంచి 70 రోజుల వ్యవధిలో ఉందని దీనికి జిప్సం ఎకరాకు 200 కేజీలు చొప్పున వేసుకోవాలని తెలిపారు. రైతులు యూరియా కంటే నానో యూరియా లాంటి ఉత్పత్తులు వాడితో పంటల దిగుబడి ఉపయుక్తంగా ఉంటుందని శాస్త్రవేత్తలు రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి వెంకట్ నారాయణ, ఎంపీఈఓ శ్యామల, గ్రామ రైతులు పాల్గొన్నారు.





## ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయకపోతే ఢిల్లీ రోడ్లపై ఆందోళన చేస్తాం

### దివ్యాంగుల హెచ్చరిక

కుందుర్పి, మేజర్ న్యూస్ : అనంత జిల్లా పేద ప్రజల కల్పతరువు ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎఫ్ఆర్సీఏను రెన్యువల్ చేయకపోతే దేశ రాజధాని ఢిల్లీ ప్రధానరోడ్లెక్కి ఆందోళన చేస్తామని కుందుర్పి మండల వికలాంగులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ లో అన్ని రంగాల్లో వెనుకబడిన అనంతపూరం జిల్లా పేద ప్రజలకు అన్ని రకాలుగా అండదండలుగా నిలబడి వారి ఎదుగుదలకు సౌకర్యాలను కల్పిస్తూ వారి ఆర్థిక ఎదుగుదలకు కృషి చేస్తున్న ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎఫ్ఆర్సిఏ రెన్యూవల్ జరగలేదన్న విషయం అందరికీ తెలిసిందే. అందుకోసం కొన్ని రాజకీయ పార్టీలే కాకుండా ప్రజాసంఘాలు, స్వచ్ఛంద సంస్థలు కూడా ఆర్డిటి ఎఫ్ఆర్సీఏ రినివల్ చేయాలని ఆందోళనలు, నిరసనలు చేసిన సంగతి తెలిసినది. మండల కేంద్రమైన కుందుర్పిలో మంగళవారం కుసుమగిరి వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ఆర్డిటి ఎఫ్సిఆర్ఏ రెన్యువల్ చేయాలంటే మండలంలోని దివ్యాంగులు కుందుర్పిలో రొడ్డేక్కారు. స్థానిక ఫాదర్ ఆలయం నుండి బయలుదేరిన వారు బ్యాంక్ సర్కిల్ మానవహారం ఏర్పాటు చేయి ఆర్డిటిఎఫ్ సిఆర్ఐ రెన్యువల్ చేయాలని నినాదాలు చేశారు. పెట్రోల్ బాంక్, వాల్మీకి సర్కిల్ మీదుగా స్థానిక తహసిల్దార్ కార్యాలయం వరకు నినాదాలు చేస్తూ వెళ్లిన దివ్యాంగులు స్థానిక తహసీల్దార్ ఓబులేష్ ని కలిసి వెంటనే ఎఫ్ఆర్సిఎస్ 201 ప్రక్రియ పూర్తి చేయాలంటూ డిమాండ్లతో కూడిన వినతిపత్రం అందించారు. అనంతరం వికలాంగులు మాట్లాడుతూ అన్ని రంగాల్లోనూ రాష్ట్రంలో అత్యంత వెనుకబడి అనంతపురం జిల్లాలో పేద ప్రజలకు విద్య, వైద్య, ఉపాధి కూడు, గూడు, అక్షరాస్యత మొదలుకొని అన్ని రంగాలలో అండగా నిలబడి వారికి చేయూతను అందించిన ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ అనేకమంది వికలాంగులకు ద్విచక్ర వాహనాలతో పాటు వారికి అవసరమైన కృతిమ అవయవాల ఉచితంగా అందించి మీకు మేమున్నామంటూ అండగా నిలబడి వికలాంగులందరూ సకలాంగుల కన్నా ముందుగా అన్ని రంగాల్లో ఎదగాలంటూ భుజము తట్టి వెన్నుదన్నుగా భరోసా ఇచ్చిన ఆర్డిటి స్వచ్ఛంద సంస్థ ఎస్సీఆర్ విషయంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు వేలాది రూపాయలు ప్రభుత్వ ఆసుపత్రులకు చెల్లించుకోలేని పరిస్థితుల్లో ఉంటే కేవలం నామమాత్రము రుసుముతో వైద్యశాలలు ఏర్పాటు చేసి వారికి ప్రత్యేక శ్రద్ధతో వైద్యం అందిస్తున్నారన్నారు. ఆర్డీపీ ఎఫ్ఆర్సిఏ రెన్యూవల్ కాకపోతే అనేక మంది ఉపాధి కోల్పోవాల్సి వస్తుందని పేదలందరూ చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం మంచి నిర్ణయం తీసుకుని ఎఫ్ఆర్సిఏ రెన్యువల్ చేయాలన్నారు. అలా జరిగిన పక్షంలో ఆర్డిటి స్వచ్ఛంద ఎఫ్ఆర్సిఏ రెన్యూవల్ కోసం దేశ రాజధాని ఢిల్లీ రోడ్లపై ఆందోళన చేయడానికి తాము సిద్ధంగా ఉన్నామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కుసుమగిరి వికలాంగుల మండల సమైక్య ప్రతినిధులు వెంకటేష్, లక్ష్మి, శ్రీనివాసులు, భీమ్ రావు, కళ్యాణదుర్గం మండల సమైక్య అధ్యక్షుడు నారాయణస్వామి దివ్యంగా జిల్లా నాయకులు వసంత్, రాజేష్, ఉద్దీప్, మరియు రిజర్వేషన్ల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు డాక్టర్ పోతుల నాగరాజు మొదలైన దివ్యాంగులు పాల్గొనడం జరిగింది.

## యూరియా కోసం అధికారులను నిలదీసిన రైతులు



కనేకల్లు, మేజర్ న్యూస్ : కణేకల్లు క్రాసింగ్ కోరమండల్ దగ్గర యూరియా కోసం తహాసిల్దార్, వ్యవసాయ అధికారులను రైతులు నిలదీశారు. కణేకల్లు పంచాయతీ పరిధిలోని కోరమాండల్ యూరియా డీలర్ వద్ద సరఫరా లేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో శుక్రవారం కణేకల్లు క్రాసింగ్ వద్ద తహసిల్దార్ బ్రహ్మయ్య, వ్యవసాయ అధికారి జగదీష్ ను రైతులు ఘెరావ్ చేసి నిలదీశారు. వరి పత్తి తదితర పంటలకు యూరియా ఎరువు అత్యవసరంగా అవసరం ఉన్నప్పటికీ సరఫరాలో తీవ్ర ఆలస్యం జరుగుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. ఎరువు కోసం తెల్లవారుజామునే డీలర్ వద్ద లైన్లు కట్టి వేచి ఉన్నా సరిపడా సరఫరా అందడం లేదని వారు ఆరోపించారు. రైతులు మాట్లాడుతూ విత్తనం వేసిన తర్వాత యూరియా దొరకకపోతే పంట నష్టపోతుంది మా పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వెంటనే సరఫరా చేయాలని కోరారు. కొంతమంది రైతులు తీవ్రంగా స్పందించి, వ్యవసాయ అవసరాల కోసం ప్రభుత్వమే ప్రత్యేక చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తహసిల్దార్ బ్రహ్మయ్య, వ్యవసాయ శాఖ అధికారి జగదీష్ పై రైతులు త్వరలో సరఫరా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అయితే, సరఫరా సరైన సమయంలో అందకపోతే పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉండటంతో రైతులు ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సంఘటన వ్యవసాయ రంగంపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉన్న నేపథ్యంలో, అధికారులు తక్షణమే స్పందించి సరఫరా లోపాన్ని పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు.

## ఆర్డిటి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ పై సీఎం స్పష్టమైన ప్రకటన చేయాలి




అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈనెల 10న సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభకు రానున్న నేపథ్యంలో... ఆర్డిటికీ ఎఫ్ సి ఆర్ ఏ రెన్యువల్ పై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ ( ఐలూ) రాష్ట్ర అధ్యక్షులు సూర్యచంద్ర యాదవ్, జిల్లా కార్యదర్శి సతీష్, జిల్లా అధ్యక్షులు వీరు యాదవ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని బార్ అసోసియేషన్ కమిటీ హాలులో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఆర్ డి టి అనేక సంవత్సరాలుగా పేదలకు .. ప్రభుత్వాలతో సమానంగా సేవలు అందించిందని కొనియాడారు. పేదలకు పక్కా గృహాలు, వైద్య సేవలు, పెద్ద విద్యార్థులకు బడులు కట్టించి ఉచిత విద్య, క్రీడలలోనూ, పేదలకు ఉన్నత విద్య కోసం ఆర్థిక సాయం అందించిందని కొనియాడారు. అలాంటి సంస్థ సేవలు నిలిచిపోతే పేదలకు అందించే సేవలు దూరమవుతాయని.... ముఖ్యమంత్రి చంద్రబాబు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి ఎఫ్ సి ఆర్ ఏ రెన్యూవల్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఐలూ నాయకులు ప్రకాష్, నాగరాజు, అశోక్, మల్లేష్ గౌడ్, లక్ష్మణ్, నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పరం చేస్తూ

## రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి..

- బిఎస్పీ డిమాండ్



**హిందూపురం మేజర్ న్యూస్:** బహుజన సమాజ్ పార్టీ హిందూపురం నియోజకవర్గ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ కార్యక్రమంలో బిఎస్పీ రాష్ట్ర కార్యదర్శి శ్రీరాములు, బిఎస్పి జిల్లా అధ్యక్షులు కొల్లకుంట వడ్డే నాగరాజ్ లు మాట్లాడుతూ ఎస్సీఎస్టీ బీసీ మైనార్టీలకు వైద్య విద్యను దూరం చేయడానికి మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేస్తూ క్యాబినెట్ సమావేశంలో నిర్ణయం తీసుకోవడం తో బహుజన విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు వైద్య విద్యను చదవాలనే ఆలోచన కూడా లేకుండా చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం చాలా అన్యాయంగా ఉందని, పిపిపి విధానాన్ని తీసుకువచ్చి చంద్రబాబు నాయుడు సామాజిక వర్గానికి ప్రయోజనం గా ఉందే తప్ప దీని వల్ల బహుజనులు కు ప్రయోజనం లేదని బిఎస్పీ నాయకులు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేస్తున్నారని దానివల్ల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు డాక్టర్ కావాలన్న కలలను చిదిమేస్తున్నారు అన్నారు. డాక్టర్ సీట్లన్నీ ప్రైవేట్ వ్యక్తులకు సీఎం చంద్రబాబు అండ్ పార్టీ అమ్ముకుంటున్నారు అని బిఎస్పీ నాయకులు ధ్వజమేత్తరు. మెడికల్ కాలేజీలు ప్రైవేట్ పాలన లోకి వస్తే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కోల్పోతారు. ప్రభుత్వంకు సంబంధించిన నాయకులు మరి ఇతర వ్యక్తులు కు మెడికల్ సీట్లను కోట్లాది రూపాయలకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడుతుందని ప్రజల ఆస్తులను 63 సంవత్సరాలకు ఎలా లీజ్ కు యిస్తారు అని పి పిపి విధానం లంచాల కోసం తమ సామాజిక వర్గ అభివృద్ధి కోసం ఉపయోగపడే విధంగా ఉందే తప్ప బహుజనులకు ప్రయోజనం అంటూ ఏమీ లేదన్నారు. కూటమి ప్రభుత్వం పది మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయడానికి క్యాబినెట్ నిర్ణయం తీసుకోవడం దారుణం అన్నారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చిన ప్రైవేటీకరణ వైపే అడుగులు వేస్తుంటారు అని తను క్యాబినెట్లో ఉన్న మంత్రి నారాయణ విద్యాసంస్థలు నడుపుతున్న వారికి మెడికల్ కళాశాలను ధారదత్తం చేయడానికి ప్రయత్నిస్తున్నట్లు ఉందని నాయకులు పేర్కొన్నారు.వైద్య విద్య కళాశాలలను ప్రైవేటీకరణ చేసే విధానాన్ని ఆపేసి ప్రభుత్వమే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నాం. లేనిచో బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో బిఎస్పీ నాయకులు దాసరి ఈశ్వరయ్య, పెన్నయ్య, సుబ్బరాయప్ప, క్రిష్టప్ప, వెంకటేశప్ప, నారాయణప్ప, రామప్ప, రామాంజినప్ప, నరసింహప్ప, రవికుమార్, మూర్తి, ఆదినారాయణ, తిరుమలేష్, గట్టు తిప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రోడ్డు డెవ లప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా హేమలతా బాయి



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా మండల పరిధిలోని రామస్వామి తండాకు చెందిన కనావత్ హేమలత భాయి నియమితులయ్యారు. మండల పరిధిలోని మారుమూల గిరిజన తండా అయినా రామ స్వామి తండాలో సాధారణ రైతు కుటుం బంలో జన్మించిన హేమలతాబాయి, క్రమశిక్షణ గల కార్య కర్తగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, ప్రజా సంక్షేమం. ప్రజా సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తూ.. గత పది సంవత్స రాలుగా తెలుగుదేశం పార్టీ హిందూపురం పార్లమెంట్ నియోజక వర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా పార్టీకి చేసిన సేవలను గుర్తించిన తెలుగు దేశం ప్రభుత్వం నేడు ఆంధ్రప్రదేశ్ రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పదవి ఇచ్చి సత్కరిం చడం జరిగిందని పలువురు పేర్కొ న్నారు. తనపై నమ్మ కం ఉంచిన తల్లిలాంటి తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కా రానికి, తన పదవికి న్యాయం చేసేలా మరింత దీక్షతో కృషి చేస్తానని తనపై పార్టీ పెద్దలు ఉంచిన నమ్మకం ఒమ్ము కాకుండా పాటుపడ తానని హేమలత బాయి తెలిపారు. డైరెక్టర్ గా తనకు పదవి రావడానికి సహకరించిన పార్టీ పెద్దలందరికీ ఈ సందర్భంగా కృతజ్ఞ తలు తెలుపుతున్నానన్నారు .

## స్వచ్ఛ్ ఆంధ్ర పై అవగాహన కార్యక్రమం



**కదిరి రూరల్, మేజర్ న్యూస్ :** సత్యసాయి జిల్లా కలెక్టర్, పంచాయతీ రాజ్ కమీషనర్ అదే శాలు మేరకు మంగళ వారం కదిరి మండలం కొండమానాయుని పాళ్యం గ్రామ పంచాయతీలో స్వచంద్రా.. స్వచ్ఛ సేవ కార్యక్రమంలో భాగంగా శానిటేషన్ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి కె .పోలప్ప, పంచాయతీ కార్యదర్శి మహేష్ పాల్గొన్నారు. గ్రామంలోని ప్రజలకి చెత్త సేకరణ బండి వస్తుంద అని అడిగి సమాచారం తెలుసు కోవడం జరిగింది. ప్రజలందరూ తడి చెత్త పొడిచెత్త వేరు చేసి వేయాలని ప్రజలకి అవగాహన కల్పిం చడం జరిగింది. ప్రభుత్వం నుంచి వచ్చే ఐ వి ఆర్ ఎస్ కాల్స్ పైన వారికి అవగాహన కల్పిం చడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.





## రైతులకు యూరియా పంపిణీ కార్యక్రమం.

**మడకశిర మేజర్ న్యూస్ :** మండలం లోని రైతులందరికీ కావాల్సిన యూరియాను స్థానిక రైతు సేవా కేంద్రాలతో పాటు సొసైటీ లో యూరియా అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి తిమ్మప్ప తెలిపారు. మంగళవారం గౌడనహళ్లి, బుల్లసముద్రం, మడకశిర గ్రామాల్లోని రైతులకు 840 బస్తాల యూరియా పంపిణీ చేసినట్టు ఆయన తెలిపారు. యూరియా విషయంలో రైతులు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అన్నారు. బుల్లసముద్రం గ్రామంలో జరిగిన యూరియా పంపిణీలో తహసిల్దార్ హసీనా బేగం, డిస్ట్రిక్ కోపరేటివ్ ఆఫీసర్ క్రిష్ణ నాయక్ పాల్గొన్నారు. ఈ వారం రోజుల్లో రైతు సేవా కేంద్రాలకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచుతామని డిస్ట్రిక్ కోపరేటివ్ ఆఫీసర్ క్రిష్ణ నాయక్ తెలిపారు. అనంతరం మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ రైతులు పంటలకు అవసరమైన మోతాదులో మాత్రమే ఎరువులు వాడాలని ఎక్కువ ఎరువులు వేస్తే నేల ఆరోగ్యం పాడవుతుంద అని అన్నారు. నానో యూరియా నానో డి ఏ పి వంటి కొత్త రకమైన ద్రవరూప ఎరువులను పిచికారి చేయడం వలన భూమికి హానికరం జరగదు అని అన్నారు. ఒక ఎకరా మొక్కజొన్నకు 130 కేజీల యూరియా, వారికి 100 కేజీల యూరియా, పత్తి పంటకు 70 కేజీల యూరియాను పంట కాలంలో మూడు దఫాలుగా వేసుకోవడం వలన నత్రజని వినియోగ సామర్థ్యం పెరుగుతుందని అన్నారు. రైతులకు వివిధ పంటలలో చేపట్టవలసిన నత్రజని సామర్థ్య పెంపు యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ కళ్ళు మరి నాగరాజు, ఆర్‌బి సోమశేఖర్ రెడ్డి, సింగల్ విండో ప్రెసిడెంట్ కన్నా, డైరెక్టర్లు చంద్రశేఖర్, నరసింహప్ప, సీఈవో సురేష్, రైతు సేవ కేంద్రం సిబ్బంది చంద్ర, అనిత మరియు స్థానిక నాయకులు జైపాల్, రైతులు పాల్గొన్నారు.

## టీచర్స్ క్రికెట్ టోర్నీ విజేతలకు ఘన సన్మానం



**కదిరి, మేజర్ న్యూస్ :** ఎన్టీకుంట ఎం ఆర్ సి నందు కదిరి టీచర్స్ క్రికెట్ టోర్నీలో విజ యం సాధించిన ఎన్ పీ కుంట జట్టు సభ్యు లందరికీ మండల విద్యాశాఖ అధికారి గోపాల్ నాయక్ సార్ శాలువ, పూల మాలమంగళవారం వారం ఘనంగా సత్కరించడం జరి గింది. ఈ సందర్భంగా ఎంఈఓ గోపాల్ నాయక్, మెంటార్ గంగాధర్ రెడ్డి, ఎస్ టీ యూ జిల్లా అధ్యక్షుడు హరి ప్రసాద్ రెడ్డి, మురళి, జట్టు కెప్టెన్ శ్రీనివాసులు, శివయ్య, హనీఫ్, శంకర్ తదిత రులు మాట్లాడుతూ గత 5 సంవత్సరాలలో కదిరి టీచర్స్ టోర్నీలో 3సార్లు విన్నర్ గా 2సార్లు రన్నర్ గా గెలవడం జరిగిందని, ఈ సంవత్సరం యూ టీ ఎఫ్ నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్లో రన్నర్ కప్ సాధిం చినట్లు తెలిపారు. మన మండలానికి క్రికెట్ లో మంచి పేరు సంపాదించినందుకు టీం సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా మన పాఠశాలలోని పేద విద్యార్థులకు నాణ్య మైన విద్యను అందించి, క్రీడలలో కూడా విద్యార్థులు రాణించేలా కృషి చేయాలని, మన మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకు రావాలని మంచి గుర్తింపు తేవాల న్నారు. భవిష్యత్తులో క్రీడల కోసం తమవంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తామని ఎం ఈ ఓ గోపాల్ నాయక్ , హెచ్ ఎం మోహన్ రెడ్డి, ఫ్యాప్టో చైర్మన్ హరిప్రసాద్ రెడ్డి, హనీఫ్, శ్రీనివాస రెడ్డి, వెంకటరామిరెడ్డి, రామాంజనేయులు ప్రకటించారు. ఈ సందర్భంగా కెప్టెన్ శ్రీనివాసులు మాట్లా డుతూ ఇంత ఘనంగా సన్మానించిన ఎం ఈ ఓ కి టీం సభ్యులందరి తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్య క్రమంలో టీం సభ్యులు ఆంజనేయులు నాయక్, చందు, కంప అంజి,రఫీ, ఆనంద రెడ్డి,శబరీష్, యోగి, నాగరాజు నాయక్, రామంజి, బాబ్జాన్, లోకేశ్వర్ రెడ్డి, వెంకటేష్, రజిని, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## తెదేపాలో చేరిన పలువురు వైసీపీ నాయకులు.

- పసుపు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



**మడకశిర, మేజర్ న్యూస్:** స్థానిక పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద మంగళవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో రోళ్ళ మండలం జిజి హట్టి , దొడ్డేరి, ఆవినకుంట , గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు వెంకటప్ప ఉమేష్ సిద్దప్ప వా రితోపాటు 20 కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలోకి చేరిన నాయకులకు మాజీ ఎమ్మెల్సీ వారికి టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఎన్నికల హామీలు ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను నెరవేర్చినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పనితీరుకు ఆకర్షితులై మడకశిర నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి తెలుగుదేశం పార్టీలో చేరామని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడకశిర పరిశీలకులు రాష్ట్ర కురుబ కార్పొరేషన్ చైర్మన్ దేవేంద్రప్ప, రాష్ట్ర ఒక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారా యణ ,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, మండల కన్వీనర్లు జీకే ఈరన్న, సింగల్ విండో అధ్యక్షులు దాసిరెడ్డి, మరియు నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర వ్యవసాయశాఖమంత్రికి స్వాగతం పలికిన అధికారులు



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** ఈనెల 10న అనంతపురము జిల్లా కేంద్రంలో పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖమంత్రి అచ్చెంనాయుడుకు మంగళవారం వ్యవసాయ శాఖ అనంతపురము డివిజన్ సహాయ సంచాలకులు అల్తాఫ్ ఆలీ ఖాన్, అనంతపురము రూరల్ వ్యవసాయాధికారి వెంకటకుమర్‌లు పుష్పగుచ్చాలు అందచేసి స్వాగతం పలికారు.



## బాలికల జూనియర్ కళాశాలకు
# సొంత భవనం నిర్మించాలి
### భారత విద్యార్థి సమాఖ్య డిమాండ్

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలకు సొంత భవనం లేకపోవడంతో విద్యార్థినులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వం బాలికల జూనియర్ కళాశాలకు సొంత భవనాన్ని మంజూరు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ఎం హారున్ రషీద్ డిమాండ్ చేశారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థి నాయకులు మంగళవారం సంబంధిత వినతి పత్రాన్ని ఆర్ఐ రామకృష్ణకు అందజేశారు. జూనియర్ కళాశాల నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు బాలికలతో కలిసి విద్యార్థి నాయకులు భారీ ప్రదర్శన చేపట్టారు. కూటమి ప్రభుత్వం ప్రతి విద్యార్థికి ఉచిత బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కళాశాల విద్యార్థులకు రుచికరమైన, నాణ్యమైన భోజనాన్ని అందించాలని కోరారు. జూనియర్ కళాశాలలో తరగతుల నిర్వహణ ఉదయం 9 నుంచి 4 గంటల వరకు పాత పద్ధతిలోనే కొనసాగే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నట్లు విద్యార్థి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు ఎల్ రాజేష్, విద్యార్థి నాయకులు సిద్ధార్థ, కార్తీక్, పవన్, నవదీప్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా వాడకంపై
# రైతులకు అవగాహన సదస్సు



**బ్రహ్మసముద్రం, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పిల్లలపల్లి గ్రామంలో యూరియా వాడకంపై రైతులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా కళ్యాణదుర్గం ఉద్యాన అధికారి, కృష్ణ తేజ రైతు సోదరులు ఎరువులను భూసార పరీక్షలు అనుసరించి అవసరం మేరకు సూచించిన పంటలలో యూరియా వాడినచో నేల ఆరోగ్యం కాపాడుకోవడమే గాక తక్కువ ఖర్చుతో పంట ఉత్పత్తులను పొందే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా వివరించారు. మరియు ఉద్యాన శాఖ 2025- 26 ఆర్థిక సంవత్సరం సంబంధించి పథకాలైన ఎమ్ఐ డి హెచ్ లో కొత్త తోటల విస్తరణ కింద నేరేడు, మామిడి, ఫార్మపాండ్స్, సోలార్ కోల్డ్ రూమ్స్, కోల్డ్ స్టోరేజస్, ఆర్ కే వైలో శాశ్వతం పందిర్లు ( ద్రాక్ష, కాకర, బీర ), ప్లాస్టిక్ క్రేట్స్ టమాటో (100) మామిడి (250) ఒక హెక్టారుకి బాక్సులు కొని బిల్ ఇచ్చినట్లయితే వారికీ 40-50% రాయితీ కల్పిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా వెనుకబడిన తరగతులకు మొదటి ప్రాధాన్యత వుంటుందని చెప్పడం జరిగింది. అనంతరం క్షేత్రస్థాయిలో ఉద్యాన పంటలను పరిశీలించారు. పంటల వారీగా యూరియా మోతాదును రైతులకు వివరించారు. అలాగే రైతులకు ఉన్న సందేహాలను కూడా అడిగి తెలుసుకున్నారు. కావున పైన తెలిపిన ఉద్యాన పథకాలను కూడా రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణ తేజ, ఉద్యాన అధికారి కళ్యాణదుర్గం, అగ్రికల్చర్ ఆఫీసర్ గోపాల్, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.





# అనంతలో కదం తొక్కిన రైతాన్నలు

**-వైసీపీ 'అన్నదాత పోరు'కు భారీగా తరలివచ్చిన రైతులు**

**- ఎప్పుడు సీఎంగా చంద్రబాబు ఉన్న వ్యవసాయ రంగానికి కష్టాలే**

**- యూరియా కొరతతో రైతులు అల్లాడుతుంటే... సిఎం బెదిరింపు వ్యాఖ్యలా ?**

**- రైతులను పూర్తిగా విస్మరించిన కూటమి ప్రభుత్వం**

**-వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**

**- ఆర్డీవోకు వినతిపత్రం అందచేసిన వైసీపీ నాయకులు**

**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** యూరియా కొరత, రైతుల సమస్యలపై వైసీపీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో అనంతపురము జిల్లా కేంద్రంలో మంగళవారం చేపట్టిన 'అన్నదాత పోరు' కు ర్యాలీకి రైతన్నలు కదం తొక్కారు. వైఎస్ఆర్సీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన 'అన్నదాత పోరు' ర్యాలీకి ముఖ్య అతిథిగా వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ రెడ్డి హాజరయ్యారు. తొలుత నగరంలోని ఆర్ట్స్ కళాశాల నుంచి టవర్‌క్లాక్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ఎత్తున రైతులతో కలిసి నరేష్‌రెడ్డి, అనంత వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్సీలు శివరామిరెడ్డి, మంగమ్మ, శింగనమల, తాడిపత్రి, రాప్తాడు సమన్వయకర్తలు శైలజానాథ్, పెద్దారెడ్డి, ప్రకాష్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ, రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు నారాయణరెడ్డి, మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్, పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి, మేధావుల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు ఈశ్వర ప్రసాద్‌రెడ్డి, పీఏసీ సభ్యుడు మహాలక్ష్మి శ్రీనివాస్, ఇతర ప్రజాప్రతినిధులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు కదం తొక్కారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు కదిలారు. ఆర్డీఓ కార్యాలయం వద్ద నిరసన చేపట్టి ఆర్డీఓ కేశవనాయుడుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అనంత వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 15 నెలలుగా రైతులు కష్టాల్లో కూరుకుపోయారని, వారి మొర ఆలకించే నాథులే కరువయ్యారని తెలిపారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా వ్యవసాయాన్ని నిర్వీర్యం చేసే చర్యలు చేపడుతుంటారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రైతులకు నాణ్యమైన విత్తనాలు అందివ్వలేకపోయారని విమర్శించారు. అవసరమైన యూరియా కూడా అందుబాటులో ఉంచలేని దౌర్భాగ్య పరిస్థితి నెలకొందన్నారు. సీజన్ ప్రారంభంలోనే డిస్ట్రిబ్యూటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి యూరియాను బ్లాక్ మార్కెట్‌కు తరలించడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమైందన్నారు. యూరియా కోసం రైతాంగం ఆందోళన చేస్తే వ్యంగ్యంగా మాట్లాడతారా? అని ధ్వజమెత్తారు. జిల్లాలో గత ఏడాది ఖరీఫ్, రబీకి సంబంధించి ఇన్‌పుట్ సబ్సిడీ, ఇన్సూరెన్స్ అందించాలని డిమాండ్ చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఏ సీజన్‌లో పంట నష్టపోతే అదే సీజన్‌లో రైతులను ఆదుకునేవారని గుర్తు చేశారు. కానీ నేడు ఆ పరిస్థితి ఎక్కడా కనిపించడం లేదని తెలిపారు. హంద్రీనీవా నుంచి నీరు వస్తున్నా ఇక్కడి చెరువులకు నీరు ఇవ్వకుండా కుప్పానికి తీసుకెళ్లారని, ఇక్కడి రైతుల పొట్టగొట్టడం ఏంటని ప్రశ్నించారు. తాము కుప్పానికి నీరు ఇవ్వడానికో.. ఇతర ప్రాంతాలకు నీరు తీసుకెళ్లడానికో వ్యతిరేకం కాదని, మమ్మల్ని పస్తు పెట్టి తీసుకెళ్లడం న్యాయమా? అని ప్రశ్నించారు. హంద్రీనీవాను వెడల్పు చేయడంతో పాటు హెచ్ఎల్సీ ఆధునీకరణ చేపట్టాలన్నారు. తుంగభద్ర నుంచి నీరు విడుదలైన నేపథ్యంలో తక్షణం హెచ్ఎల్సీ నార్త్, సౌత్ కెనాళ్లకు నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించే అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మేయర్, డిప్యూటి మేయర్లు, వైఎస్ఆర్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యా రంగానికి.. ఇచ్చిన హామీలను
# నెరవేర్చకుండానే సంబరాలా ?

**- వైయస్సార్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** రాష్టంలో కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి ప్రభుత్వ విద్యా వ్యవస్థ బలహీన దిశగా అడుగులు వేసిందని దాని ఫలితంగా విద్యార్థులకు సూపర్ మోసం చేసిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందని వైయస్సార్ విద్యార్థి విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ యాదవ్ ఒక ప్రకటనలో విమర్శించారు. విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ఇవ్వడం లేదని, విద్యార్థులకి సర్టిఫికెట్లు కాలేజీలు ఇవ్వడం లేదన్నారు. ప్రభుత్వ హాస్టల్ విద్యార్థులకు నాణ్యమైన భోజనం, వసతి ఇవ్వలేదని హైకోర్టు హెచ్చరించినా కూడా ఇప్పటికీ ఇవ్వలేని దుస్థితిలో



కూటమి ప్రభుత్వం ఉందని విమర్శించారు. హాస్టల్ విద్యార్థులను మోసం చేస్తున్నదని దుయ్య బట్టారన్నారు. పేద,మధ్య తరగతి వర్గాల వారు డాక్టర్లుగా కావాలన్న సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలు తీసుకొని వస్తే వాటిని ప్రైవేట్ కి అప్పగించి వైద్యాన్ని ఖరీదుగా మార్చేస్తున్నారని విమర్శించారు. డబ్బు ఉన్న వారే డాక్టర్లు కావాలని సంకల్పించిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి దక్కుతుందని దుయ్యబట్టారు. విద్యార్థి సమస్యల మీద చంద్రబాబు నాయుడు అనంతపురం సభలో మాట్లాడాలని కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.